





తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక







ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :25 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం- 11 - నవంబర్ - 2025

## నేపాల్, బంగ్లాదేశ్‌లలో... భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర




2

- సరిహద్దులకు కొన్నికిలోమీటర్ల దూరంలో ఉగ్రస్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత వేగవంతమైన కార్యకలాపాలు
- సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచిన నిఘా వర్గాలు

## జడ్జీలపై ఆరోపణల ట్రెండ్.. సహించబోం: సీజేఐ గవాయ్ అసహనం




2

- జడ్జీలపై నిరాధార ఆరోపణల ట్రెండ్ పెరగడంపై సీజేఐ గవాయ్ ఆందోళన
- అనుకూలంగా తీర్పు రాకపోతే నిందించడం సరికాదన్న సుప్రీంకోర్టు
- తెలంగాణ హైకోర్టు జడ్జిపై ఆరోపణల కేసులో కీలక వ్యాఖ్యలు
- పిటిషనర్ క్షమాపణను జడ్జి అంగీకరించడంతో కేసు మూసివేత
- ఇలాంటి పద్ధతులను తీవ్రంగా ఖండించాలని స్పష్టం చేసిన ధర్మాసనం
- ఆరోపణలు చేసేటప్పుడు న్యాయవాదులు జాగ్రత్తగా ఉండాలని సూచన

తమకు అనుకూలంగా తీర్పులు రానప్పుడు న్యాయమూర్తులపై తీవ్రమైన, నిరాధార ఆరోపణలు చేసే ధోరణి పెరిగిపోవడంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్...

# సీఎం చంద్రబాబు కీలక సమీక్ష



### విశాఖ కేంద్రంగా భారీ ఎకనామిక్ రీజియన్

- రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి
- శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ
- ఆర్థిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ
- సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసు కుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే మిగతా..2లో

## ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి: మంత్రి నారా లోకేశ్




- తిరుమల లడ్డూ వివాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు
- ఇది కల్తీ కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని స్పష్టీకరణ
- సుప్రీంకోర్టు నియమించిన సిట్ నిజాలను వెలికితీసిందని వెల్లడి
- చట్టప్రకారం దోషులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక
- పవిత్రమైన విషయాలతో ఆడుకున్న వారు భారీ మూల్యం చెల్లించాలన్న లోకేశ్

### ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...

## గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం



- రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష
- ఖరీఫ్ ధాన్యం నిల్వ కోసం గోడౌన్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- మొత్తం 34 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం నిల్వకు ఏర్పాట్లు
- డ్రైయర్లు ఉన్న మిల్లులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- గోడౌన్ల వద్ద నిఘా కోసం ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాలని స్పష్టం

## అమెరికాలో ఏపీ విద్యార్థిని మృతి.. ఆదుకునేందుకు కదిలిన ప్రవాస భారతీయులు



- అమెరికాలో కన్నుమూసిన బాపట్ల జిల్లా విద్యార్థిని రాజ్యలక్ష్మి
- ఉన్నత చదువుల కోసం టెక్సాస్ వెళ్లి అనారోగ్యంతో మృతి
- ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో సాయానికి పిలుపు
- మృతదేహం తరలింపు కోసం ముందుకొచ్చిన ప్రవాస భారతీయులు
- గోఫండ్‌మీ ద్వారా నిధులు సేకరిస్తున్న భారత కమ్యూనిటీ

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ఓ విద్యార్థిని అనా రోగ్యంతో అకాల మరణం చెందింది. బాపట్ల జిల్లా కారంచేడుకు చెందిన మిగతా..2లో

## హిందూ బాలికలు టార్గెట్.. పాతబస్తీలో డ్రగ్స్-లైంగిక దాడులు..




- బండి సంజయ్ సోమవారం ట్వీట్ చేస్తూ, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా ఖండించారు
- ప్రస్తుతం ఆ బాలిక భరోసా సెంటర్‌లో సహాయం పొందుతోంది
- పోలీసులు డ్రగ్స్ వినియోగం, బాలికపై దాడి గురించి ఏ విధమైన విచారణ జరపలే

: పాతబస్తీలో మైనర్ బాలికలపై జరుగుతున్న డ్రగ్స్, లైంగిక దాడుల ఘటనలపై బాధితుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమార్తెలను అదిల్ అలియాస్ అజీజ్ అనే వ్యక్తి నేతృత్వంలోని మిగతా..2లో

## జూబ్లీహిల్స్ లో లాస్ట్ మినిట్ రాజకీయం, ఊహించని మలుపు..!!

**మూడు పార్టీల మధ్య పోరు ఉన్నా.. రెండు ప్రధాన పార్టీల మధ్య హోరా హోరీ తప్పేలా లేదు**

- పోలింగ్ ముగిసే వరకూ ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకునేందుకు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు వ్యూహాలు అమలు
- జూబ్లీహిల్స్ పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది
- పోలింగ్ ముగిసే వరకూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే వ్యూహాలను స్థానిక కేడర్ తో అమలు
- ఓ సామాజిక వర్గం ఓట్లపై దృష్టి సారించిన పార్టీలు అక్కడ సరికొత్త వ్యూహాలు అమలు




జూబ్లీహిల్స్ పోలింగ్ కు కౌంట్ డౌన్ మొదలైంది. ఈ ఉప ఎన్నికలో గెలుపు మూడు ప్రధాన పార్టీల కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం మరో గంట పొడిగించింది. పోలింగ్ ముగిసే వరకూ ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకునేందుకు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు వ్యూహాలు అమలు చేస్తున్నారు.

## తెలంగాణ స్పీకర్?పై సుప్రీంకోర్టులో కోర్టుధిక్కార పిటిషన్ వేసిన కేటీఆర్



- ఎమ్మెల్యేల ఫిరాయింపులపై చర్యలు తీసుకోలేదని ఆరోపణ
- అత్యవసర విచారణ జరపాలని కోరిన బీఆర్ఎస్ న్యాయవాది
- విచారణకు మరింత గడువు కోరిన స్పీకర్ కార్యాలయం

తెలంగాణ రాజకీయాలు మరోసారి సుప్రీంకోర్టుకు చేరాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జాప్యం చేస్తున్నారంటూ శాసనసభ స్పీకర్ మిగతా..2లో

# నవంబర్? 18న ప్రమాణ స్వీకారం చేస్తా : తేజస్వి యాదవ్

- సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఆర్?జేడీ నేతృత్వంలోని మహాగర్?బంధన్ బిహార్?లో?
- 'ఓట్ల చోరీని, వంచన'ను సహించదని స్పష్టం చేశారు.
- నంబర్? 6న వేసిన ఓటర్ల లింగం వారీ డేటాను ఈసీ వెల్లడించలేదు
- 'జెండర్?-వైజ్? (స్త్రీ, పురుషులు, థర్డ్ జెండర్ ఓటర్ల) డేటా'ను ఎందుకు వెల్లడించలేదు
- ఎలక్షన్ కమిషన్ సరిగ్గా పనిచేయడం లేదని తేజస్వి యాదవ్? ఆరోపించారు.
- బిహార్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తేజస్వి యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.



: ఎన్నికల సంఘంపై ఆర్?జేడీ నేత, మహాగర్?బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్? తీవ్ర విమర్శలు గుప్పించారు. బిహార్?లో మొదటి దశ పోలింగ్ జరిగి 4 రోజులు గడిచిన తర్వాత కూడా 'జెండర్?-వైజ్? (స్త్రీ, పురుషులు, థర్డ్ జెండర్ ఓటర్ల) డేటా'ను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు.



## హజ్ కోటాపై భారత్, సౌదీ మధ్య ఒప్పందం- ఈసారి ఎంతమంది వెళ్లొచ్చంటే?

2లో

: భారత్, సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక హజ్ ఒప్పందం కుదిరింది. హజ్ కోటాపై ఇరుదేశాలు తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 2026 సంవత్సరానికిగాను భారత్ నుంచి 1,75,025 మంది యాత్రికులకు సౌదీ అవకాశం ఇచ్చింది. జెడ్డాలో జరిగిన కార్యక్రమంలో భారత్ తరఫున మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, సౌదీ మంత్రి తౌఫిక్ బిన్ ఫజ్వాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

సౌదీలో కిరణ్ రిజిజు పర్యటన

మూడు రోజుల సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లిన కిరణ్ రిజిజు, ఆ దేశ మంత్రి తౌఫిక్ బిన్ ఫజ్వాన్?తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఇరుదేశాల మంత్రులు హజ్ యాత్ర సన్నాహాలను సమీక్షించారు. సమన్వయం, మద్దతు వంటి అంశాల గురించి చర్చించారు. భారతీయ యాత్రికుల కోసం తీర్థయాత్ర ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించడానికి ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించారు. యాత్రికులకు సౌకర్యవంతమైన తీర్థయాత్ర మిగతా..2లో

## ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ : నేడు వైట్ హౌస్‌లో ట్రంప్‌తో భేటీ!



- తాజాగా నేడు (సోమవారం, నవంబర్ 10న) వైట్ హౌస్‌లో వీరిద్దరి మధ్య సమావేశం జరగనుంది.
- 29 జనవరి 2025న అల్-షారా సిరియా అధ్యక్షుడిగా నియమితులయ్యారు
- ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగినందుకు అమెరికా అతడిపై 10 మిలియన్ డాలర్ల రివార్డు కూడా ప్రకటించింది
- 2016లో అల్-షారా అల్-ఖైదాతో ఉన్న సంబంధాలను తెంచుకున్నాడు.

సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షారా ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. 1946లో సిరియా స్వాతంత్ర్యం పొందిన తర్వాత అమెరికాను సంద ర్శించిన మొట్టమొదటి సిరియా దేశాధినేత అల్-షారా కావడం విశేషం. అమెరికా అధ్యక్షుడు మిగతా..2లో

## నేపాల్, బంగ్లాదేశ్‌లలో...
# భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్థాన్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, శిక్షణ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్, నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల మాధ్యమ వార్తా సంస్థలు పేర్కొన్నాయి.ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ కార్యకలాపాలు మరింత వేగవంతమైనట్లు తెలుస్తోంది. ఉగ్రవాద శిక్షణ పొందే వారి కోసం బంగ్లాదేశ్, నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దులోని రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన వారిని అరెస్టు చేయగా, వారి విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టులపై కూడా నిఘా ఉంచినట్లు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైష్ ఏ మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయని తెలిపాయి.ఇందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాదేశ్‌కు, నేపాల్‌కు నిరంతర వలసలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు అవసరమైన నిధులను టర్కీ సమకూరుస్తున్నట్లు సమాచారం. ఢాకాలోని జమాత్-ఈ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు టర్కీ నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు కూడా ఈ నిఘా వర్గాలు వెల్లడించాయి.

## జడ్జీలపై ఆరోపణల ట్రెండ్.. సహించబోం: సీజేఐ గవాయ్ అసహనం

మొదటి పేజి తరువాయి

ఇలాంటి పద్ధతులను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఎన్. పెద్ది రాజు అనే వ్యక్తిపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా సీజేఐ సోమవారం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌషుమి భట్టాచార్యపై పెద్ది రాజు తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసింది. అయితే, పిటిషనర్ పెద్ది రాజు చెప్పిన క్షమాపణను సదరు న్యాయమూర్తి అంగీకరిం చారని సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే కోర్టుకు తెలిపారు. దీంతో ధర్మాసనం ఈ కేసును మూసి వేసింది. అయినప్పటికీ, ఈ ధోరణిపై సీజేఐ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."న్యాయస్థానానికి సేవకులుగా ఉండే న్యాయవాదులకు కోర్టు పట్ల ఒక బాధ్యత ఉంటుంది. శిక్షించడంలో కాదు, క్షమాపణ చెప్పినప్పుడు క్షమించడంలోనే చట్టం యొక్క గొప్పతనం ఉంటుంది. ఆరోపణలు ఎదుర్కొన్న హైకోర్టు న్యాయమూర్తే క్షమాపణను అంగీకరించారు కాబట్టి మేము ఈ కేసును ముందుకు తీసుకెళ్లడం లేదు. అయితే, న్యాయ మూర్తులపై ఆరోపణలు చేసే పిటిషన్లపై సంతకాలు చేసే ముందు న్యాయవాదులు చాలా జాగ్రత్తగా ఉండాలి" అని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

కేసు నేపథ్యం ఏమిటి?

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీ/ఎస్టీ చట్టం కేసులో హైకోర్టు ఉపశమనం కల్పించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ పెద్ది రాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన బదిలీ పిటిషన్‌లో తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి పక్షపాతంతో వ్యవహరించారని, అనుచితంగా ప్రవర్తించారని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై జులై లో తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు, పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు నిరాకరించి.. రాజు, అతని న్యాయ వాదులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న పదవీ విరమణ చేయనున్న సీజేఐ గవాయ్, న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి చర్యల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

# అమెరికాలో ఏపీ విద్యార్థిని మృతి..
# ఆదుకునేందుకు కదిలిన ప్రవాస భారతీయులు

మొదటి పేజి తరువాయి

యార్లగడ్డ రాజ్యలక్ష్మి (23) మృతితో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో, ఆమె మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు అమెరికాలోని ప్రవాస భారతీయులు ముందుకొచ్చారు. 'గోఫండ్‌మీ' వేదికగా నిధులు సేకరిస్తున్నట్లు మృతురాలి బంధువు చైతన్య వెల్లడించారు. రాజ్యలక్ష్మి కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో విద్యనభ్యసించింది. అనంతరం, 2023లో ఎంఎస్ కంప్యూటర్ సైన్స్ చదివేందుకు అమెరికాలోని టెక్సాస్‌లో గల యూనివర్సిటీ ఆఫ్ న్యూహెవన్‌లో చేరింది. ఇటీవల తన కోర్సును పూర్తి చేసి స్నేహితులతో కలిసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉంది. ఈ క్రమంలో ఆమె అనారోగ్యానికి గురయింది. ఈ నెల 6వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన రాజ్యలక్ష్మి... తనకు జలుబు, ఆయాసంగా ఉందని, చికిత్స కోసం 9న వైద్యుడి అపాయింట్‌మెంట్ తీసుకున్నానని తెలిపింది. అదే రోజు రాత్రి స్నేహితులతో కలిసి నిద్రపోయిన ఆమె, ఉదయం అల్పాహారం కోసం స్నేహితులు లేపగా కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆమె మరణానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు అక్కడి అధికారులు శవపరీక్ష నిర్వహిస్తున్నారు. రాజ్యలక్ష్మి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో మృతదేహాన్ని భారత్‌కు తరలించడం, అంత్యక్రియల ఖర్చులు, ఆమె పేరు మీద ఉన్న విద్యా రుణాలు తీర్చడం, తల్లిదండ్రులకు కొంత ఆర్థిక సాయం అందించడం కోసం భారత కమ్యూనిటీ ఈ నిధుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...
# గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సుమారు 35 బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సూరిబాబు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై
# ఉద్దేశపూర్వక దాడి: మంత్రి నారా లోకేశ్

గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ వ్యవహారంలో నిజాలను బయటపెట్టిందని లోకేశ్ తెలిపారు. "ఇది కల్తీ కాదు.. హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. మన నమ్మకాన్ని అపవిత్రం చేసే ప్రయత్నం. ఇది భరతమాత ఆత్మపై జరిగిన నేరం" అని ఆయన అభివర్ణించారు. దోషులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. పవిత్రమైన విషయాలతో చెలగాటమాడిన వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ఎవరైతే పవిత్రతతో ఆడుకున్నారో వారు తగిన మూల్యం చెల్లించాలి... ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొన్నారు.

## తెలంగాణ స్పీకర్?పై సుప్రీంకోర్టులో కోర్టుధిక్కార పిటిషన్ వేసిన కేటీఆర్

మొదటి పేజి తరువాయి

గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసింది. గతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరఫున ఈ పిటిషన్ దాఖలైంది.మరోవైపు, ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు కావాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టులో అదనపు పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ క్రమంలో, తమ ధిక్కార పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని బీఆర్ఎస్ తరపు న్యాయవాది మోహిత్ రావు కోరారు. తమ కేసు విచారణకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ గవాయ్... "నేను ఈ నెల 23న పదవీ విరమణ చేస్తున్నాను. ఆ తర్వాత నవంబర్ 24 నుంచి సుప్రీంకోర్టుకు సెలవులు" అని వ్యాఖ్యానించారు.వాదనలు విన్న అనంతరం, ఈ పిటిషన్‌పై విచారణను వచ్చే సోమవారం చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిటిషన్‌తో పాటు స్పీకర్ కార్యాలయం వేసిన అదనపు పిటిషన్‌పై కూడా సోమవారం విచారణ జరగడం ఖాయమైంది.

# జూబ్లీహిల్స్ లో లాస్ట్ మినిట్ రాజకీయం, ఊహించని మలుపు..!!

మొదటి పేజి తరువాయి




తాజా సమీకరణాల మేరకు హొరా హొరీ సమరం ఖాయంగా కనిపిస్తోంది. చివరి నిమిషంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అనూహ్య ఫలితం దిశగా పోలింగ్ ఉండే అవకాశం కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. అటు ప్రచారం ముగిసిన తరువాత ప్రధాన పార్టీల నేతలు చివరి ప్రయత్నాలు ప్రారంభించారు. పోలింగ్ ముగిసే వరకూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే వ్యూహాలను స్థానిక కేడర్ తో అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ మంత్రులతో సమీక్ష చేసారు. పోలింగ్ పూర్తయ్యే వరకూ అప్రమత్తంగా ఉండాలని తేల్చి చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష చేసారు. భారీ స్థాయిలో ఓటింగ్ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బీజేపీ నేతలు సైతం డివిజన్ల వారీగా తమ వంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇక.. ఇప్పటికే పలు సర్వే నివేదికలు తమ అంచనాలను వెల్లడించాయి. మూడు పార్టీల మధ్య పోరు ఉన్నా.. రెండు ప్రధాన పార్టీల మధ్య హొరా హొరీ తప్పేలా లేదు. ఎవరికి వారు తమ గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే.. సామాజిక సమీకరణాలు ఇక్కడ కీలకంగా మారాయి. కాంగ్రెస్ తొలి నుంచి అభ్యర్థి ఎంపిక నుంచి ఓటింగ్ వరకు వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేసింది. మంత్రులను బరిలోకి దించింది. మిత్రపక్షాల సహకారం పరోక్షంగా అందుతోంది. బీఆర్ఎస్ గెలుపు పైన సర్వే నివేదికలతో మరింత పెంచుకుంది. బీజేపీ నేతలు లోక్ సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని చెబుతున్నారు. అయితే.. బస్తీ ప్రాంతాలు ఎక్కువ గా ఉండటం తో నాయకులు ప్రస్తుతం ప్రతి పోలింగ్ కేంద్రం, డివిజన్ వారీగా లెక్కలు వేస్తున్నారు. ఓ సామాజిక వర్గం ఓట్లపై దృష్టి సారించిన పార్టీలు అక్కడ సరికొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. డివిజన్ల వారీగా పోలింగ్ ముగిసే వరకూ పక్కా వ్యూహాత్మకంగా వ్యవహ రించేలా ప్రణాళికలు సిద్ధం చేసాయి. అయితే, ఈ నువ్వా నేనా అన్నట్లుగా సాగుతున్న ఈ పోరు లో ఎవరు గెలిచినా మెజార్టీ స్వల్పమేననేది గ్రౌండ్ రిపోర్ట్. మరి ఓటర్ల తీర్పు ఏంటో వేచి చూడాల్సిందే..

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్... సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

మొదటి పేజి తరువాయి

లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

# హిందూ బాలికలు టార్గెట్..
# పాతబస్తీలో డ్రగ్స్-లైంగిక దాడులు..

మొదటి పేజి తరువాయి

గ్యాంగ్ డ్రగ్స్‌కు అలవాటు చేశారని పలుమార్లు దాడి చేసిందని వారు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం ట్వీట్ చేస్తూ, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా ఖండించారు. తల్లిదండ్రుల వాంగ్మూలం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దారుణ ఘటనపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. సీసీటీవీ ఫుటేజీల్లోనూ నిందితులు బాధిత బాలికను మళ్లీ డ్రగ్స్ కోసం తీసుకు వెళ్తున్న దృశ్యాలు రికార్డ్ అయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు బాలికను అస్వస్థత కారణంగా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా, గ్యాంగ్ నాయకుడు వారిని అడ్డగించి, బలవంతంగా ఆమెను స్కూటర్‌పై తీసుకెళ్లిపోయాడు.. కానీ తల్లిదండ్రులు అతన్ని పట్టుకోలేకపోయారని తెలిపారు. దీనిపై తల్లిదండ్రులు పదేపదే విజ్ఞప్తులు చేసినప్పటికీ, పోలీసు అధికారులు ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదని ఆరోపించారు. పోలీసులు డ్రగ్స్ వినియోగం, బాలికపై దాడి గురించి ఏ విధమైన విచారణ జరపలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ బాలిక భరోసా సెంటర్‌లో సహాయం పొందుతోంది.. కానీ బాలిక డ్రగ్ రాకెట్ పంజాలో ఇరుక్కుపోయి బాధపడుతోందని ఆవేదన చెందారు. నిందితులపై ఎలాంటి చర్య తీసుకోలేదని బండిసంజయ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ : నేడు వైట్ హౌస్‌లో ట్రంప్‌తో భేటీ!

మొదటి పేజి తరువాయి



డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్య పర్యటన సందర్భంగా మే నెలలో సౌదీ అరేబియాలో సిరియా అధ్యక్షుడు అల్-షారాతో మొదటిసారి సమావేశమయ్యారు. ఆ సమయంలోనే ట్రంప్ సిరియాపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. తాజాగా నేడు (సోమవారం, నవంబర్ 10న) వైట్ హౌస్‌లో వీరిద్దరి మధ్య సమావేశం జరగనుంది. ఒకప్పుడు అహ్మద్ అల్-షారా ఒక భయంకరమైన ఉగ్రవాది. అప్పుడు అతడిని అబు మొహమ్మద్ అల్-గోలాని అనే పేరుతో పిలిచేవారు. 2003లో అమెరికా ఇరాక్‌పై దాడి చేయడానికి కొద్దికాలం ముందు అతడు అల్-ఖైదా ఉగ్రవాద సంస్థలో చేరాడు. 2006 నుంచి 2011 వరకు అల్-షారా అమెరికా జైలులో బందీగా ఉన్నాడు. ఆ తర్వాత ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగినందుకు అమెరికా అతడిపై 10 మిలియన్ డాలర్ల రివార్డు కూడా ప్రకటించింది.జైలు నుంచి విడుదలైన తర్వాత అల్-షారా సిరియా అంతర్యుద్ధంలో అస్సాద్ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి అల్-ఖైదా మద్దతుతో 2012లో అల్-నుస్రా ఫ్రంట్‌ను స్థాపించాడు. 2016లో అల్-షారా అల్-ఖైదాతో ఉన్న సంబంధాలను తెంచుకున్నాడు. అంతర్జాతీయ జిహాద్‌ను విడిచిపెట్టి సిరియాలోని మైనారిటీలను రక్షించే ఉద్దేశంతో దేశ పాలనపై దృష్టి పెట్టాడు. ఈ క్రమంలో 2017లో అల్-నుస్రాను ఇతర సంస్థలతో విలీనం చేసి హయత్ తహ్రీర్ అల్-షాం ను స్థాపించాడు. 8 డిసెంబర్ 2024న, సిరియాలో జరిగిన అధికార మార్పిడిలో %ఝు% కీలక పాత్ర పోషించింది. ఈ మార్పిడిలో అల్-షారా ముఖ్య భూమిక వహించాడు. 29 జనవరి 2025న అల్-షారా సిరియా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అల్-షారా అమెరికా పర్యటన, ట్రంప్‌తో సమావేశం అమెరికా వైఖరిలో ఆకస్మిక మార్పును సూచిస్తుంది. ఒకప్పుడు అమెరికా మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌ల జాబితాలో ఉన్న వ్యక్తిని ఆ జాబితా నుంచి తొలగించి ఇప్పుడు వైట్ హౌస్‌లో సగౌరవంగా ఆహ్వానించడం ఆశ్చర్యం కలిగించడంతో పాటు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

# హజ్ కోటాపై భారత్, సౌదీ మధ్య ఒప్పందం- ఈసారి ఎంతమంది వెళ్లొచ్చంటే?

మొదటి పేజి తరువాయి



అనుభవాన్ని నిర్ధారించడానికి సౌకర్యాలు, రవాణా, వసతి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడంపై చర్చలు జరిపారు. ఈ క్రమంలో భారత్, సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక హజ్ ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో ఇరుపక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ప్రవాస భారతీయులతో రిజిజు భేటీ

కిరణ్ రిజిజు ఈ పర్యటన సందర్భంగా హజ్ యాత్ర%-%2026 కోసం జరుగుతున్న సన్నాహాలను గురించి తెలుసుకోవడానికి జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం, కాన్సులేట్ జనరల్ అధికారులతో అంతర్గత సమీక్ష సమావేశాన్ని కూడా నిర్వహించారు. భారతీయ యాత్రికుల సంక్షేమం, సౌకర్యాన్ని నిర్ధారించడానికి సౌదీ అధికారులతో సమన్వయంగా, సన్నిహితంగా ఉండేందుకు కాన్సులేట్ బృందాలు చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. యాత్రికులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలపై ప్రత్యక్ష అవగాహన పొందడానికి జెడ్డాలోని టెర్మినల్-1, హరమైన్ స్టేషన్?తో సహా జెడ్డా, తైఫ్?లోని కీలకమైన హజ్, ఉమ్రా సంబంధిత ప్రదేశాలను కూడా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పర్యటించారు. అలాగే జెడ్డా, తైఫ్?లోని ప్రవాస భారతీయులనుతోనూ కాసేపు ముచ్చటించారు.

'ఇరుదేశాల సంబంధాల బలోపేతంలో ఇదొక ముఖ్యమైన అడుగు'

కాగా, భారత్-సౌదీ అరేబియా మధ్య కుదిరిన ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై కిరణ్ రిజిజు హర్షం వ్యక్తం చేశారు. ఈ డీల్ ఇరుదేశాల సంబంధాలను మరింతగా బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. సౌదీ అరేబియా మంత్రి డాక్టర్ తౌఫిక్ బిన్ ఫజ్వాన్?తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించానని చెప్పారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై సంతకాలు చేశాయని వెల్లడించారు. 2026 సంవత్సరానికి భారతీయ యాత్రికులకు 1,75,025 హజ్ కోటా లభించిందని స్పష్టం చేశారు. "హజ్ యాత్ర 2026పై ఇరుదేశాల మంత్రులం చర్చించుకున్నాం. మా చర్చలు హజ్ యాత్రికులు అందరికీ సురక్షితమైన, సంతృప్తికరమైన దర్శనానికి కల్పించడమనే ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించాయి" అని రిజిజు ఎక్స్ పోస్ట్?లో పేర్కొన్నారు. భారత్, సౌదీ అరేబియా మధ్య బలమైన సంబంధాలకు ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయి అని కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో ముఖ్యంగా సాంస్కృతిక మార్పిడి, సమాజ సంక్షేమం కోసం సహకారాన్ని విస్తరించడానికి రెండు దేశాల ఉమ్మడి నిబద్ధతతో ఉన్నాయని తెలిపారు. కాగా, కిరణ్ రిజిజు సౌదీ పర్యటన వల్ల భారత్-సౌదీ అరేబియా మధ్య సంబంధాలు మరింత మెరుగుపడనున్నాయి. అలాగే ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే రిజిజు పర్యటనతో ఇరుదేశాల మధ్య పరస్పర గౌరవం, స్నేహం, సహకార స్ఫూర్తి మరింత బలపడింది. సౌదీ పర్యటనలో కిరణ్ రిజిజుతో అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్. మహాజన్, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (హజ్) రామ్ సింగలతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఉంది. సౌదీ హజ్, ఉమ్రా మంత్రి ఆహ్వానం మేరకు ఈ పర్యటన చేశారు.

# నవంబర్? 18న ప్రమాణ స్వీకారం చేస్తా : తేజస్వి యాదవ్

మొదటి పేజి తరువాయి



సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఆర్?జేడీ నేతృత్వంలోని మహాగఠ్?బంధన్ బిహార్?లో? 'ఓట్ల చోరీని, వంచన'ను సహించదని స్పష్టం చేశారు. "బిహార్?లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నాలుగు రోజులు గడిచింది. అయినా కూడా నంబర్? 6న వేసిన ఓటర్ల లింగం వారీ డేటాను ఈసీ వెల్లడించలేదు. ఇలా జరగడం ఇదే మొదటిసారి. గతంలో జెండర్-వైజ్ డేటాను వెంటనే ఇచ్చేవారు."

ఈసీ సరిగ్గా పని చేయడం ఆపేసింది!

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో ఎలక్షన్ కమిషన్ సరిగ్గా పనిచేయడం లేదని తేజస్వి యాదవ్? ఆరోపించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ ?షాతో ఈసీ కుమ్మక్కై సమస్యలు సృష్టించడానికి ప్రయత్నిస్తే, అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఆయన హెచ్చరించారు. "బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి మొత్తం 208 కంపెనీల భద్రతా సిబ్బందిని బిహార్ ఎన్నికల విధుల కోసం మోహరించారు. ఇలా ఎందుకు చేశారు? బిహార్?లో మోహరించిన పోలీసుల్లో ఏకంగా 68 శాతం మంది బిహార్ పాలిత రాష్ట్రాలకు చెందినవారే.

మేము వారిపై నిఘా ఉంచుతున్నాం. కేంద్ర హోంమంత్రి అమిత్? షాతో సహా బయటి వ్యక్తులు బిహార్?ను నియంత్రించాలని అనుకుంటున్నారు. అయితే దీనిని బిహార్ ప్రజలు అనుమతించరు" అని తేజస్వి యాదవ్ అన్నారు.

మోదీ నెగిటివ్ రాజకీయాలు

తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీపై కూడా విమర్శలు గుప్పించారు. "మోదీ తన ఎన్నికల ప్రచార సమయంలో బిహార్?లోని నిరుద్యోగం, వలసలు వంటి సమస్యల గురించి మాట్లాడలేదు. కేవలం కుటిల రాజకీయాలు చేశారు. మరి ఈ రోజుల్లో మోదీ ఎలాంటి వెబ్ సిరీస్?లు చూస్తున్నారో నాకు తెలియదు. సామ్రాట్ చౌదరి, డాక్టర్ దిలీప్ జైసావల్?, మంగళ్? పాండేలపై ఉన్న అవినీతి ఆరోపణలపై ఆయన ఏమీ మాట్లాడలేదు. హులాస్? పాండే, ఆనంద్? మోహన్?, సునీల్? పాండే, మనోర్మ దేవీ లాంటి వారితో మోదీ వేదిక పంచుకున్నారు. వారేమైనా నిజాయితీపరులైన రాజకీయ నాయకులా కోట్లాది రూపాయల సృజన్ కుంభకోణంలో ప్రధాన నిందితుడైన విపిన్ శర్మను మోదీ పట్నాలో కలిశారు" అని తేజస్వి యాదవ్? విమర్శల వర్షం కురిపించారు.బిహార్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తేజస్వి యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతేకాకుండా 'నవంబర్? 18న తాము ప్రమాణ స్వీకారం చేస్తామని అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని, మహాగఠ్?బంధన్ బిహార్ ఎన్నికల్లో గెలిస్తే నేరస్థులు, మతతత్వ శక్తులు, అవినీతి పరులపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. బిహార్ లో 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈనెల 6న 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరిగింది. మిగిలిన 122 సీట్లకు ఈ నెల 11న రెండో దశ పోలింగ్? జరగనుంది. 14న బిహార్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# సంపాదకీయం

## పర్యావరణ స్వచ్ఛత ధార్మిక కర్తవ్యం

నింగిలో కాంతి పుంజాలు, ఆకాశాన్ని బద్దలు కొట్టే శబ్దరావాలు... దీపావళి నడి రేయి.. అయినా ఎడతెగని టపాసుల మోతలు... నిద్ర పట్టడం లేదు, విసుగు కమ్మేస్తోంది. సమీపంలో ఉన్న ఒక పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేశాను. 'అర్ధరాత్రి దాటిపోయింది. టపాకాయలు ఇంకా పేలుతూనే ఉన్నాయి. సుప్రీం కోర్టు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకుంటారా?' ఆవలివైపు నుంచి అలసట ధ్వనిస్తున్న గొంతు వినిపించింది: 'మా ప్రయత్నం మేము చేస్తున్నాం, అయితే ప్రజలు మా మాట వినడం లేదు'. ఆ రాత్రి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పట్ల జాలి కలిగింది. పౌరులు లెక్క చేయనప్పుడు, రాత్రి పది తరువాత టపాసులు కాల్చకూడదన్న కోర్టు ఆదేశాన్ని వారు ఎలా అమలుపరచగలరు? మరుసటి ఉదయం యథావిధిగా, చెంతనే ఉన్న ఒక ఉద్యానవనంలో వ్యాహ్యాళికి వెళ్లాను. చల్లనిగాలి, కాదు, విషతుల్య వాయువును శ్వాసిస్తూ నడుస్తున్నాను. శరదృతువు ఉదయం సూర్యకాంతి స్థానంలో దట్టమైన, నల్లని పొగమంచు! క్రితం రాత్రి కొంత మంది ఆనందోత్సాహాల అనివార్య పర్యవసానమది, ఎంతో మంది ఇతరులకు భరింపరాని యాతన, సందేహం లేదు. భారతదేశ రాజధాని, ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాలలో ఒకటిగా ఉన్నది! ఇందుకు జవాబుదారీ ఎవరు? అక్టోబర్ నుంచి జనవరి మధ్యనాళ్ల దాకా న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయి దాటడం కద్దు. అందునా దీపావళి పండుగ రోజుల్లో గాలి నాణ్యత మరింత అధ్వానమైపోతోంది. శ్వాసకోశ వ్యాధులు మరింత తీవ్రమవుతాయి. ఆ రోగాలు లేనివారు సైతం విషపూరిత గాలిని పీల్చి అనారోగ్యం కోరల్లో చిక్కుకోవడం పరిపాటి. దీపావళి పండుగ సందర్భంలో టపాసులపై నిషేధాన్ని ఎత్తివేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎందుకు నిర్ణయం తీసుకున్నది? 'విరుద్ధ ఆసక్తుల' మధ్య సమతుల్యతకు గౌరవనీయ న్యాయమూర్తులు చిత్తశుద్ధితో ప్రయత్నించారా? లేక బాణసంచాపై ఆంక్షలు 'హిందూ మనోభావాల'ను వ్యతిరేకించడమేనని వాదిస్తున్న వారిని అనునయించేందుకే సర్వోన్నత న్యాయస్థానం ఆ నిర్ణయం తీసుకున్నదా? తనపై గర్హనీయమైన బూటుదాడికి కారణమైన (విష్ణువు ప్రతిమపై) స్వీయ వ్యాఖ్యలకు సీజేఐ ఇప్పటికే హిందుత్వవాదుల నుంచి తీవ్ర విమర్శల నెదుర్కొంటున్నారు. తన శత్రువులతో శాంతి పడేందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారా? 'గ్రీన్ క్రాకర్స్' (ఈ పదం ఒక విరోధాభాసాలంకారం)ను ఆమోదించడం సమర్థనీయమేనా? దీపావళి వేడుకలు, పర్యావరణ పరిరక్షణకు అదొక మధ్యేదారి అని భావించారా? న్యాయమూర్తుల ఉద్దేశం ఏమైనప్పటికీ మరింత బాణసంచాకు అనుమతినివ్వడం టపాసులను మరింత నిర్భయంగా కాల్చేందుకే పౌరులను పురిగొల్పింది. టపాకాయల తయారీదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఢిల్లీ ప్రభుత్వం తాము నిర్దేశించిన నిబంధనలను అమలు పరచగలదని సర్వోన్నత న్యాయమూర్తులు ఆశించారా? ఢిల్లీ ప్రభుత్వం తన పక్షపాత వైఖరిని నిస్సిగ్గుగా బయటపెట్టుకున్నది. 27 ఏళ్ల 'వనవాసం' అనంతరం బీజేపీ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో అధికారంలోకి వచ్చింది. టపాకాయల ఆనందోత్సాహాలను ఢిల్లీ వాసులకు మళ్లీ ఇస్తామనేది బీజేపీ ఇచ్చిన హామీలలో ఒకటి. మురుగునీటి పారుదల సదుపాయాలను మెరుగుపరచడం, రోడ్లపై కొండలుగా పేరుకు పోతున్న చెత్తా చెదారాన్ని తొలగించడం మొదలైన తక్షణ కర్తవ్యాలను నిర్వహించడానికి బదులు 'దీపావళి' టపాసుల వేడుక సంప్రదాయాన్ని పునరుద్ధరించేందుకు అధికారంలో ఉన్నవారు దృఢంగా నిర్ణయించుకున్నారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు పేల్చడం 'ఒక సాంస్కృతిక వేడుక' అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా అభివర్ణించారు. మంచిదే. అయితే ప్రజల ఆరోగ్యానికి వాటిల్లే హాని విషయమేమిటి? బాణసంచాను నిషేధించడం ద్వారా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరించిందని బీజేపీ పదే పదే ఆరోపించింది. ఇదొక ప్రమాదకరమైన వాదన. అత్యంత ప్రధానమైన ప్రజారోగ్యం అంశాన్ని మతంతో ముడిపెట్టేందుకు ఉద్దేశించిన వాదన అది. మొరటు మెజారిటేరియన్ రాజకీయాలకు అదొక తార్కాణం. ఇటువంటి అహేతుక జనాకర్షక కథనాల కారణంగా ప్రతిపక్షాలు ఆత్మరక్షణలో పడిపోయాయి. నిర్మల పర్యావరణం కంటే మతపరమైన బుజ్జగింపే ఎక్కువ ఓట్లు తీసుకువస్తుంది మరి. బాణాసంచా కాల్చడమనేది దీపావళి వేడుకల్లో అంతర్భాగమని చెప్పేందుకు చారిత్రక సాక్ష్యాధారాలు లేవు. మన పెద్దలు, పూర్వీకులు దీపావళిని వెలుగుల పండుగగా చూశారేగానీ చెవులు చిల్లులు పడే శబ్దహేలగా ఎవరూ పరిగణించలేదు. దీపకాంతుల దృశ్యం భవిష్యత్తుకు భరోసానిచ్చే ఆశాజ్యోతిగా భావించడం పరిపాటి. బాణసంచా తయారీ ఇటీవలి కాలంలోనే వందల కోట్ల వ్యాపారమై పోయింది. వినియోగదారు మతతత్వం ఆ వ్యాపారానికి తోడయింది. దీంతో మతపరమైన ప్రతి సందర్భమూ ఒక మహావేడుకగా పరిణమించింది. వ్యాపారానికి అతీతమైనది ఏదీ లేకుండా పోయింది. సరే, ఓటు బ్యాంకు రాజకీయాలు మతపరమైన భావోద్వేగాలను సంతృప్తి పరచడానికి ప్రాధాన్యమివ్వసాగాయి. బక్రీద్ పండుగనాడు మేకలను వధించేందుకు ముస్లింలకు అనుమతినిస్తున్నప్పుడు, దీపావళి రోజుల్లో హిందువులకు తమ ఇష్టానుసారం బాణసంచాను కాల్చేందుకు అనుమతి ఎందుకు ఇవ్వకూడదు? ఇదొక అతార్కిక వాదన. తార్కికతపై భావోద్వేగాలు గెలిచినప్పుడు ఇటువంటి అర్థం పర్థం లేని వాదనలు వస్తాయి. ఇది, మనకు మనమే హాని చేసుకోవడమే. సర్వోన్నతన్యాయస్థానం ఆదేశాలను అమలుపరిచేందుకు ప్రభుత్వం నిజంగా నిబద్ధమైతే ఆ విషయాన్ని పోలీసులకు స్పష్టంగా తెలియజేసి ఉండవల్సింది. కోర్టు ఉత్తర్వును కచ్చితంగా అమలుపరచాలని, నిబంధనలను ఉల్లంఘించిన

# మన బుర్రల్లో గుజ్జు సరిగ్గా లేదు.. మనకూ ట్రీట్‌మెంట్ అవసరమే!



నిజంగా నిన్నటి తుని అమ్మాయిని చాలా మంది బ్లేమ్ చేస్తున్న విధానం చూస్తుంటే మన బుర్రలు ఇంత గొప్పగా ఎదిగినప్పుడు ఇలాంటి ఘోరాలు ఎందుకు ఆగుతాయిలే అనిపించింది. అసలు అది హెరాస్మెంట్ అని కూడా తెలీకుండా ట్రాప్ చేస్తే జనాలేమో ఆ అమ్మాయిని తప్పుపడుతున్నారు. ఆడవాళ్లు కూడా ఇలా మాట్లాడడం చాలా దారుణంగా అనిపించింది. ఆమె మైనర్, తనకు ఏం జరుగుతుందో తెలియని వయసు.. అది బరితెగించినట్టు ఎలా అవుతుంది? పిల్లలపై ఏం జరుగుతుందో గ్రహించేంత ఎడ్యుకేషన్ లేదని కదా మనం అర్థం చేసుకోవాలి. తెలిసి లేదా తెలియకుండా తనపై జరిగిన ఎక్స్‌ప్లాయిటేషన్‌కు ఆ అమ్మాయి విక్టిమ్. తన జీవితంలో ఇలా జరిగింది అంటే బాధితురాలిని కాదు బ్లేమ్ చేయాల్సింది. మీ బుర్రలను..

### అంగ్రేజోం కే జమానే కే జైలర్ అస్రాని

### సెక్స్ ఎడ్యుకేషన్ లేమితో తంటాలు..

నిందితుడు చచ్చి బతికిపోయాడు కానీ వాడు ఒక అమాయిక అమ్మాయిని ట్రాప్ చేసి, తనకు అనుకూలంగా మలచుకుని, ఇదేమి తప్పు కాదు అన్నట్టుగా మలుచుకున్నాడు. అదే ముందుగానే పిల్లలకు సెక్స్ ఎడ్యుకేషన్ ఉండుంటే, వీడి లాంటి వాళ్లకు ఈ అవకాశం తగ్గేది కదా.. ముందే పిల్లల బుర్రలో సెక్స్ ఎడ్యుకేషన్ ఉంటే, ఇలాంటి ఘటనల పట్ల వాళ్లు అలర్ట్ అవుతారు. అసలు ఇది తప్పు ఇది కరెక్ట్ అని తెలియని వాళ్లకు, ఖాళీ కాగితం లాంటి బుర్ర ఉన్న పిల్లలకు.. దాని మీద ఏది కరెక్ట్ అని రాస్తే అదే వాళ్లు ఫాలో అవుతారని కనీసం మనం అర్థం చేసుకోలేకపోతున్నాం.

### దక్షిణాదిన తొలి దర్శక నిర్మాత ఆర్. నటరాజ ముదలియార్

### మొబైల్ ఇవ్వం అంటే కుదరదు..

పిల్లలకు మొబైల్ ఇవ్వం అంటే కుదిరే పరిస్థితులు కావు ఇవి. అప్‌డేటెడ్ డిజిటల్ చదువుల్లో, మొబైల్, లాప్‌టాప్ వాడకాలు చాలా పెరిగాయి. ముఖ్యంగా కోవిడ్ తర్వాత దాదాపు అన్నిరంగాల్లో లాగే చదువు కూడా డిజిటలైజ్ అయింది. ఏఐ యుగం ఇది. పిల్లలు ఎక్స్‌ప్లోర్ అవ్వడానికి అన్నిరకాలుగా మనం చేయూతను ఇవ్వాలి. అలాగే వాళ్లను కనిపెడుతూ ఉండాలి. ఫ్రెండ్లీ పేరెంటింగ్‌తో పిల్లలకు తల్లిదండ్రులు నిరంతరం ప్రేమగా, మానసికంగా దగ్గరగా, చనువుగా ఉండాలి. ప్రేమతోనే కనిపెట్టుకోవాలి.

### గురువు వెనుతిరుగుడంటే.. వ్యవస్థ పతనానికి సంకేతం!

### కోర్టులకూ, కర్మసిద్ధాంతానికీ తేడా ఉండదు!


మొట్టమొదటగా పెళ్లికి ముందే కాబోయే జీవిత భాగస్వాములకు వైవాహిక జీవితం, హెల్తీ పెయిర్‌పై కౌన్సిలింగ్ అవసరం. ఏ మాత్రం అవగాహన లేకుండానే చాలామంది తల్లులవుతున్నారు. నిందితుల విషయంలో ఒకసారి న్యాయవ్యవస్థ పునరాలోచించాలి. ఎక్కడ లోపం జరుగుతుందని స్టడీ చేయడానికి క్రైమ్ రిపోర్టులు మొదలైనవి చాలా ఉన్నాయి.. కేవలం శిక్షించడమే మా బాధ్యత, టిట్ ఫర్ టాట్, వాడు హర్ట్ చేశాడు కాబట్టి వాడు కూడా హర్ట్ అవ్వాలి అన్నట్టుగా వ్యవహరిస్తే కోర్టులకు, కర్మసిద్ధాంతం మాట్లాడే సామాన్యులకు తేడా ఉండదు.

గందరగోళంగా బీసీ బంద్.. ఈ బంద్‌లో ఎవరు ఎవరిని నిరసించారు?

### మొహం మీదే మాటలు విసరొద్దు..

ఇప్పుడు ఆ అమ్మాయికి కౌన్సిలింగ్ అవసరం, ఆమె మానసిక పరిస్థితి ఎలా ఉంది? ఆ పిల్ల జీవితంలో ఏ రకంగానూ దుష్ప్రచారం చేయకుండా ఆమెను కాపాడుకోవాలి. ఆ పిల్ల పరిస్థితి ఏంటి అని కూడా లేకుండా ఇష్టం వచ్చినట్టు ఊహాగానాలు రాస్తున్నారు.. ఆ అమ్మాయికి ఇప్పుడు సమాజం నుంచి సపోర్ట్ అవసరం. అది చేయకుండా ఇలాగే మొహం మీదే మాటలు విసిరితే మార్పు ఏం వస్తుంది? మన బుర్రల్లో గుజ్జు సరిగ్గా లేదు అని కూడా ఇలాంటి ఘటనలు ఎక్స్‌పోజ్ చేస్తున్నాయి..

# గురువు వెనుతిరుగుడంటే.. వ్యవస్థ పతనానికి సంకేతం!



ఒకప్పుడు విద్య అనేది ఆత్మీయత, విలువలు, గౌరవం అనే త్రివేణి ప్రవంతిలా ప్రవహించింది. ఇప్పుడు అది గణాంకాలు, ఫలితాలు, రికార్డుల గజదొంగల వలలో చిక్కుకుంది. బోధనకు అంకితమై ఉన్న గురువు, క్రమంగా పరిపాలనా బంధనాల బానిసగా మారుతున్నాడు. ఇది వ్యక్తిగత వైఫల్యం కాదు.. విద్యా వ్యవస్థ పతనానికి సంకేతం.

### మన బుర్రల్లో గుజ్జు సరిగ్గా లేదు.. మనకూ ట్రీట్‌మెంట్ అవసరమే!

'గురువు వెనుతిరుగుతుండు' అనే మాట మనకు ఒక హెచ్చరిక. దాన్ని వినగలిగితేనే మన భవిష్యత్తు నిలుస్తుంది. గురువుకు గౌరవం, స్వేచ్ఛ, భద్రత ఇవ్వగలిగితేనే విద్యార్థికి సృజనాత్మకత, జ్ఞానం, ఆనందం వస్తాయి. ఉపాధ్యాయుడికి బోధన వృత్తి పట్ల నిరాశ పెరగడం, విద్యార్థి–గురువు సంబంధం బలహీనపడడం దేశ భవిష్యత్తుకు ప్రమాదం.

అంగ్రేజోం కే జమానే కే జైలర్ అస్రాని

### గణాంకాల బందీగా గురువు

భారతదేశంలో గురువును 'ఆచార్య దేవోభవ' అని పూజిం చిన కాలం ఉంది. కానీ నేటి విద్యా వ్యవస్థలో గురువు ఒక అధి కార యంత్రంలో భాగంగా మారిపోయారు. ప్రైవేట్ పాఠశాలలలో 'ఫలితాలు' అన్న పదం గురువును గణాంకాల బందీగా మార్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో 'రికార్డు పనులు' గురువును బోధన నుంచి దూరం చేశాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు రోజంతా బోధనలో కంటే డేటా ఎంట్రీ, రిజిస్టర్ రాయడం, వివిధ పథకాల పర్యవేక్షణలో ఎక్కువ సమయం వెచ్చిస్తున్నాడు.

### దక్షిణాదిన తొలి దర్శక నిర్మాత ఆర్. నటరాజ ముదలియార్

### కుదించుకుపోతున్న బోధనా స్వేచ్ఛ

పాఠశాలల్లో బోధనా స్వేచ్ఛ క్రమంగా తగ్గిపోతోంది. ప్రతి పాఠం 'మైక్రో ప్లాన్'లో బంధించబడింది. 'ఇంత సమయానికి ఇంత చదువు' అనే గణాంకం గురువుపై ఒత్తిడిగా మా రింది. ఒక మంచి సైన్స్ టీచర్ తన సృజనాత్మక పద్ధతులను వినియోగించాలంటే కూడా అనుమతి అవసరం అవుతోంది. పరీక్షల కేంద్రీకరణ, సిలబస్ భారం, మార్కుల ఆధారిత ఫలితాలు.. ఇవన్నీ బోధనను యాంత్రికంగా మార్చాయి.

గందరగోళంగా బీసీ బంద్.. ఈ బంద్‌లో ఎవరు ఎవరిని నిరసించారు?

### గురువులు కాదు... రిపోర్టింగ్ యూనిట్స్!

ప్రైవేట్ పాఠశాలలలో గురువులు 'రిపోర్టింగ్ యూనిట్స్ 'గా మారిపోయారు. విద్యార్థుల అభ్యాసం కంటే తల్లిదండ్రుల సంతృప్తి, ఫీజు వసూళ్లు, మార్కుల రేటింగ్‌లు ప్రాధాన్యం పొందుతున్నాయి. ఒక ఉపాధ్యాయుడు ఒకే రోజులో ఐదు నుండి తొమ్మిది పీరియడ్స్ బోధించి, దాని తర్వాత 'పెర్ఫార్మెన్స్ రిపోర్ట్' సిద్ధం చేయాలి, తరువాత ఫోన్‌లో తల్లిదండ్రులతో మాట్లాడాలి.. దీనికి విరామం లేదు. వారికి చెల్లించబడే వేతనం కూడా కనీస జీవన ప్రమాణాలకు సరిపోకపోవడం పరిస్థితిని మరింత దయనీయంగా చేస్తోంది.

### ఆసక్తి, ఉత్సాహం రెండు పోతున్నాయ్!

గ్రామీణ ప్రాంతాల్లో ఒక పాఠశాలలో ముగ్గురు గురువులు ఉంటే, విద్యార్థులు 150 మంది ఉంటారు. మరోవైపు ఏకోపాధ్యాయ పాఠశాలలు. వీటిలో తరగతుల బోధనతో పాటు మధ్యాహ్న భోజన పథకం, సర్కార్ ఆదేశాలు, వివిధ సర్వేలు, ఎన్నికల పనులు... ఇవన్నీ గురువుల భుజాలపై పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో బోధన నాణ్యతను కాపాడటం కష్టం. విద్యార్థులు ఆసక్తి కోల్పోతున్నారు, గురువులు ఉత్సాహం కోల్పోతున్నారు. అధిక పరిపాలనా ఒత్తిడి, తగిన గౌరవం లేకపోవడం, బోధన స్వేచ్ఛ కోల్పోవడం వంటి కారణాల వల్ల ఉపాధ్యాయులు మానసికంగా అలసిపోతున్నారని ఈ మధ్య పరిశోధనలు నొక్కి చెబుతున్నాయి. కొంతమంది ఉపాధ్యాయులు డిప్రెషన్, ఆందోళన, అసహనం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఇది విద్యార్థుల అభ్యాస వాతావరణాన్ని కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది.

### పరీక్షకు తయారీగా విద్య

విద్య అంటే మార్కులు సంపాదించడం కాదు. మానవత్వం, విలువలను పెంపొందించటం. కానీ నేటి విధానం ఫలితాలను మాత్రమే కొలుస్తోంది. మనం విద్యను 'జీవితానికి తయారీ'గా చూడకుండా, 'పరీక్షకు తయారీ'గా మార్చేశాం. దీని ఫలితంగా సృజనాత్మకత, స్వతంత్ర ఆలోచన, సమాజం పట్ల బాధ్యత అనే విలువలు తగ్గిపోతున్నాయి. గురువులకు స్వేచ్ఛ ఇవ్వాలి, బోధన పద్ధతులలో స్వతంత్రత ఉండాలి. ప్రతి గురువు తన సృజనాత్మకతను ప్రదర్శించగల వాతావరణం అవసరం. పరిపాలనా పనులు తగ్గించాలి, విద్యా శాఖ గురువులను రికార్డు పనుల బంధనాల నుంచి విముక్తం చేయాలి. ఒక ప్రత్యేక పరిపాలనా విభాగం ఈ పనులను నిర్వర్తించాలి. ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్యానికి మద్దతు, సలహా కేంద్రాలు, శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి, గురువుల మానసిక శ్రేయస్సును కాపాడాలి. వేతనాలు, గౌరవం పెంచాలి, 'గురువు అంటే గౌరవం' అన్న భావనను తిరిగి తెచ్చుకోవాలి. సరైన వేతనం, స్థిర ఉద్యోగ భద్రత అవసరం. విద్యార్థి, గురువు సంబంధం పునరుద్ధరణ జరగాలి. సాంకేతికత మధ్యలో మానవ సంబంధం కనుమరుగవుతోంది. ఈ అనుబంధాన్ని తిరిగి బలపరచాలి.

### గురువు వెళ్తున్నారు అంటే..

గురువు వెళ్తున్నారు అంటే అది కేవలం ఉద్యోగం వదిలి పెట్టడం కాదు.. ఒక విలువ వదిలి పెడుతున్నట్లు అర్థం. బోధన వృత్తి పట్ల నిరాశ పెరగడం, విద్యార్థి%-%గురువు సంబం ధం బలహీనపడడం దేశ భవిష్యత్తుకు ప్రమాదం. అందుకే ఇప్పుడు అత్యవసరమైన పని.. విద్యను తిరిగి మానవతా విలువల దిశగా తిప్పడం. గురువుకు గౌరవం, స్వేచ్ఛ, భద్రత ఇవ్వగలిగితేనే విద్యార్థికి సృజనాత్మకత, జ్ఞానం, ఆనందం వస్తాయి. గురువు నిలబడితేనే దేశం ఎదుగుతుంది. 'గురువు వెనుతిరుగుతుండు' అనేది ఒక హెచ్చరిక. దాన్ని వినగలిగితేనే మన విద్యా వ్యవస్థ నిలబడగలదు.

# గందరగోళంగా బీసీ బంద్.. ఈ బంద్‌లో ఎవరు ఎవరిని నిరసించారు?

యుద్ధం అంటే శత్రువు ఉండాలి.. కానీ ఇక్కడ ఎవరికి ఎవరు శత్రువో తెలీదు.. అందరూ ఒకే యుద్ధ శిబిరంలో ఉన్నారు.. వలస పాలన నుంచి విముక్తి కావాలంటూ స్వాతంత్ర్య పోరాటం.. నిజాం నవాబును గద్దె దించాలంటూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం.. ప్రత్యేక తెలంగాణ కావాలంటూ తెలంగాణ ఉద్యమం.. ఇలా ప్రతి ఉద్యమానికి ఓ శత్రువు, గమ్యం ఉన్నాయి. కానీ గత శనివారం నాటి బీసీ బంద్‌లో శత్రువు ఎవరో తెలియకుండానే బంద్ రూపంలో పోరాటం చేశారు..

### మన బుర్రల్లో గుజ్జు సరిగ్గా లేదు.. మనకూ ట్రీట్‌మెంట్ అవసరమే!

బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత, రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు డిమాండ్‌తో బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌లో బీసీ రిజర్వేషన్ల అనుమతి కోరేవారు శిబిరంలో ఉన్నారు.. విచిత్రంగా అనుమతి ఇవ్వాల్సిన వారూ అదే శిబిరంలో ఉన్నారు.. ఆ బంద్‌ను చూస్తే రాజుగారి దేవతా వస్త్రాలు కథ కచ్చితంగా గుర్తుకు వస్తుంది.. దేశ చరిత్రలో కనివిని ఎరుగని బంద్ ఇదే అంటే అతిశయోక్తి కాదేమో..? అని పలువురు రాజకీయ పరిశీలకులు, మేధావుల అభిప్రాయం..

అంగ్రేజోం కే జమానే కే జైలర్ అస్రాని

ఎవరిపై నిరసన తెలియజేస్తున్నారు..?

బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించాలనే డిమాండుతో అఖిల పక్షాల ఆధ్వర్యంలో గత శనివారం రాష్ట్ర బంద్ నిర్వహించాలంటూ అన్ని రాజకీయ పార్టీల వారు తమ నాయకులు, కార్యకర్తలకు పిలుపులిచ్చారు. ఇంతవరకూ బాగానే ఉంది. రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో సవరణ చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం. ఆశ్చర్యకరంగా ఆ పార్టీ వారూ ఈ బంద్‌లో పాల్గొన్నారు. 9వ షెడ్యూల్‌లో సవరణ సాధించిన తమిళనాడు ప్రభుత్వం ఇవాళ ఆ రాష్ట్రంలో 69% రిజర్వేషన్లు పొందుతోంది. తమిళనాడు తరహాలో పోరాటం చేయాల్సిన అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇక్కడ శనివారం నాటి బంద్‌లో పాల్గొంది.. దీంతో ఎవరిపై ఎవరు నిరసన వ్యక్తం చేస్తున్నారో అర్థం కాక సామాన్యులు జుట్టు పీక్కున్నారు. చట్ట సభల్లో పోరాడాల్సిన గెలిచిన నాయకులు నడి వీధికి ఎందుకు ఎక్కారో అర్థం కాకుండా ఉందని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇదిలా ఉంటే అఖిల పక్షాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదుటకు తీసుకెళ్లకుండా ఒంటరి ప్రయాణం ఎందుకు చేశారని బీఆర్ఎస్ పార్టీ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### దక్షిణాదిన తొలి దర్శక నిర్మాత ఆర్. నటరాజ ముదలియార్

### ముఖ్య నాయకులు కనిపించకుండానే..

ఇక తానా తందానా అనే చిన్నా చితకా పార్టీలు తమ గత కాలపు ఉద్యమ ప్రస్థానాలను విస్మరించి గాలివాటు నిర్ణయాలతో ప్రజలను గందరగోళానికి నెట్టేశాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా రాష్ట్రంలో స్వల్ప ఉద్రిక్తతలు మినహా ఏ హింసాయుత ఘటన జరగకుండా బంద్ విజయవంతంగా జరిగింది. అయితే, ఆశ్చర్యకరంగా ప్రధాన మీడియా, సోషల్ మీడియాలో రిజర్వేషన్లపై సవాళ్లు విసురుకున్న రాజకీయ పార్టీల కొందరు ముఖ్య నాయకులు, ఆయా ప్రాంతాల మంత్రులు, ఎమ్మెల్యేలు బంద్‌లో కనిపించలేదు. కొన్ని పార్టీల నాయకులు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మరి ఆ ప్రాంత బీసీలంతా గొంగట్లో కూర్చుని ఏదో ఏరుకున్నట్లా? అనేది ప్రధాన ప్రశ్న.

గురువు వెనుతిరుగుడంటే.. వ్యవస్థ పతనానికి సంకేతం!

నష్టపోయింది సామాన్యులే..

శనివారం బంద్ దృష్ట్యా ఏ ఆర్టీసీ డిపో నుంచి బస్సులు బయటకు రాలేదు. ఎక్కడ ఆందోళనకారులు ఇబ్బందులు సృష్టిస్తారో అని. కానీ అంత పరిస్థితి కనిపించలేదు. కరెక్టుగా బంద్ తర్వాతి రోజు నుండి దీపావళి సెలవులు రావడంతో హైదరాబాద్, ఇతర పట్టణాల నుంచి సొంతూర్లకు వెళ్లాలనుకున్న వారికి సందులో సడేమియాగా ఆటోల వారు, ప్రైవేట్ వాహనాల వారు ఛార్జీలను రెండు, మూడింతలు చేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలు మూసేయడంతో విద్యార్థులకు నష్టం వాటిల్లింది. దుకాణాలు యథావిధిగా తెరిచారు. చిత్రమేమిటంటే శనివారం బంద్ ఉన్నట్లు తమకు సమాచారం కూడా ఇవ్వలేదని పలు దుకాణాల వారు అంటున్నారు. ఇదీ బంద్‌పై రాజకీయ పార్టీల నిబద్ధత అని సామాన్య ప్రజల ఆవేదన. న్యాయస్థానం మాత్రం తమ పని తాము నింపాదిగా చేస్తూ ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారో చెప్పాలంటూ తాఖీదు జారీ చేసింది.

స్థానిక సంస్థలకే పరిమితమైతే..?

ఈ రిజర్వేషన్ల వివాదం స్థానిక సంస్థల ఎన్నికలకే పరిమితమైతే ఉపయోగం అంతంత మాత్రమే అని విద్యావంతుల ఆవేదన. శాసనసభ, లోక్‌సభ ఎన్నికలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా సవరణ చేస్తేనే ప్రయోజనం ఉంటుందని వారి వాదన.. ఏం జరుగుతుందో భవిష్యత్తే నిర్ణయిస్తుంది.

# నూతనంగా 'అంజలి ఫిజియోథెరపీ కేర్ సెంటర్' ప్రారంభం

## పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్వాని



చిలకలూరిపేట **అక్షర విజేత :** పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా, పట్టణంలో నూతనంగా 'అంజలి ఫిజియోథెరపీ కేర్ సెంటర్' ప్రారంభమైంది. చౌత్ర సెంటర్ రోడ్డులోని వినాయకుడి గుడి పక్కన ఏర్పాటు చేసిన ఈ కేర్ సెంటర్‌ను మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్వాని ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్వాని మాట్లాడుతూపట్టణంలో ఇలాంటి అత్యాధునిక ఫిజియోథెరపీ కేంద్రాలు ఏర్పాటు కావడం ఎంతో శుభపరిణామమని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో ఫిజియోథెరపీ అవసరం పెరుగుతోందని, ముఖ్యంగా కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి, నరాలు, కండరాల సమస్యలతో బాధపడే వారికి ఈ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేర్ సెంటర్ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు కౌన్సిలర్లు, వైద్యులు, ఫిజియోథెరపీ సెంటర్ సిబ్బంది మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# పేట పురపాలక సంఘ కార్యాలయంలో సిద్ధి బ్రోన్ జయంతి వేడుకలు ఘనం



చిలకలూరిపేట **అక్షర విజేత :** చిలకలూరిపేట పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం సిద్ధి బ్రోన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సిద్ధి బ్రోన్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో, పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రఫాని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ, సిద్ధి బ్రోన్ రచనలు, కథలను ఆంగ్లం నుండి తెలుగులోకి అనువదించడం ద్వారా నేటి యువత ఎంతో మంది పుస్తకాలు చదవడం ప్రారంభించారని, ఇది ఒక మంచి పరిణామం అని కొనియాడారు. సిద్ధి బ్రోన్ సాహితీ సేవను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, డి ఈ రహీమ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కంటి పూజలు





మెంటాడ: **అక్షర విజేత :** ఉత్తరాంధ్రలో స్వయంభుగా వెలసిన ఆలయాల్లో ఒకటైన జయితి శ్రీ భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక మూడవ సోమవారం సందర్భంగా ముక్కంటి పూజలను ఘనంగా నిర్వహించారు. మండలంలో జయితి గ్రామంలో జయంతుడు కాలము నుండి ఉన్న స్వయంభుగా వెలసిన శ్రీ భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో ఇరువైపులా శ్రీ మహాగణపతి అమ్మవార్ల తో వెలసిల్లిన స్వామివారికి వేదమంత్రాల మధ్య పంచామృతాల అభిషేకాలతో విభూతి చందన అలంకరణలతో స్వయంభుగా వెలసిన లింగ స్వరూపానికి ఉపవాస భక్తిశ్రద్ధలతో లింగ పూజ నిర్వహించి విశేష పూజలు చేశారు. సుమారు 30 గ్రామాల భక్తజనం వచ్చి భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామిని ఆరాధించి స్వామి వారి ఆశీస్సులు పొంది స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ముఖ్యంగా మండలంలోని అన్ని సైవాళయాలు మహిళలు భక్తులతో కిటకిటలాడాయి మహిళలు భక్తిశ్రద్ధలతో గరుడ స్తంభం సన్నిధిలో ధూప దీపారాధన నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజించి భ్రమరాంబికా దేవి మల్లికార్జున స్వామి ఆశీస్సులు పొందారు.

# 9వ వార్డులోని నూతన నిర్మాణం కొరకు డ్రైన్ లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



చిలకలూరిపేట **అక్షర విజేత :** చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రివర్యులు మన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు తొమ్మిదో వార్డ్ లోని నూతనంగా డ్రైన్ లు ఏర్పాటు చేయుటకు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్వాని ఈ కార్యక్రమంలో వార్డ్ సెక్రెటరీ మామిళ్ళ దాస్,బూత్ కన్వీనర్ జొన్నలగడ్డ మ్యాథిస్, కో కన్వీనర్ బడేమియా,కోట ప్రకాష్ రావు,రాజు, శేషగిరి పరిశీలించిరు.

# కవి కోకిల అస్తమయం భారతావనికి తీరని లోటు

## లోక్ నాయక్ అందెశ్రీ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్



మంత్రాలయం **అక్షర విజేత :** ఒక అనాధ గోడ్ల కాపరిగా పనిచేసిన వ్యక్తి చదువు లేకపోయినా తన భావాలతో కవిగా మారి దేశ ప్రజల మన్నన పొందుతూ దేశ ప్రగతి ఆశిస్తూ ఎన్నో గేయాలు రాస్తూ తెలుగు ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్న అందేశ్రీ మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ అన్నారు, ఆయన ఆత్మకు శాంతి కలగాలన్నారు, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఆయన రచించిన గేయ రచన మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు, నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు యాడ ఉన్నాడో కానీ కంటికి కనరాడు అనే గేయం ప్రపంచం కనుమరుగయ్యేంతవరకు ఉంటుందన్నారు, ఇటువంటి సమాజ హితం కోరే మహానుభావులను కోల్పోవడం భారతదేశానికి తీరని లోటని అన్నారు. అందెశ్రీ మాటలు హృదయాలను ప్రేరేపిస్తూనే ఉంటాయి ఆయన కవిత్వం నాకు ఓదార్పునిచ్చింది. మరియు బలాన్నిచ్చింది మీరు ఇచ్చిన గేయ రచనలు దేశం పంచుకున్నందుకు మీకు శతకోటి ధన్యవాదాలు మీరు లేకపోవచ్చు కానీ మీ మాటలు మనుగడ సాగిస్తూ రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తామని అన్నారు...

# దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## కార్పొరేషన్ చైర్మన్ గా కె. నాగుల్ మీరా ప్రమాణాస్వీకారం

ముఖ్యఅతిథులు ఎంపీ కేశినేని శివనాథ్, (చిన్ని)ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్



మంగళగిరి- **అక్షర విజేత :** నాగుల్ మీరా ఆధ్వర్యంలో నూర్ బాషా దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ కు అండగా వుంటాము టిడిపిలో క్రమశిక్షణ గల నాయకుడు నూర్ బాషా దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి. ఈ సంఘానికి నిధులు కూడా వచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్, నాగుల్ మీరా తో కలిసి సీఎం చంద్రబాబు తో మాట్లాడి కృషి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు నూర్ బాషా దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా నాగుల్ మీరా ప్రమాణ స్వీకారంతో పాటు ఆ కార్పొరేషన్ కి చెందిన 15 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం తాడేపల్లిలోని అన్నపూర్ణ కన్వెన్షన్ లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భీమశంకర రావు ఆధ్వర్యంలో కె.నాగుల్ మీరా నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా ఆ కార్పొరేషన్ కి చెందిన 15 మంది డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నాగుల్ మీరాకు ఎంపీ కేశినేని శివనాథ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అలాగే కార్పొరేషన్ డైరెక్టర్లకు కూడా ఎం.పీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలుపుతూ సన్మానించారు.

### ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ

తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడికి నాగుల్ మీరా మారు పేరు అన్నారు. 1999లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నాగుల్ మీరా ఆ తర్వాత ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ అధినేత నారా చంద్రబాబు ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటిస్తున్న నాయకుడంటూ కొనియాడారు. నాగుల్ మీరాకు పదవి ఒక అలంకారం మాత్రమే అంటూ నూర్ బాషా దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా 20 లక్షల మందికి సేవ చేసే అవకాశం లభించటం అదృష్టమన్నారు. రాబోయే మూడున్నరేళ్లలో నూర్ బాషా అభివృద్ధి నాగుల్ మీరా కృషి చేయాలని కోరుకున్నారు ఆర్థికంగా ముస్లిం సమాజం వెనకబడిన సమాజం కాగా, ఇందులో ముఖ్యంగా వెనకబడిన నూర్ బాషా సంఘాన్ని ఆర్థికంగా సీఎం చంద్రబాబు సహకారంతో ముందుకు నడిపించాలని నాగుల్ మీరాను కోరారు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. చట్టసభలో నూర్ బాషా సంఘానికి అవకాశం కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో యువతకు బంగారు భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో రాష్ట్రంలోనే ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి అందరం సహకారం అందంచాలని కోరారు ఇక కె.నాగుల్ మీరా కుటుంబానికిక తమ



కుటుంబానికి 35 సంవత్సరాల నుంచి అనుబంధం వుందని గుర్తు చేసుకున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో తొలి అడుగు నుంచి నాగుల్ మీరా దగ్గర వుండి నడిపించారని పేర్కొన్నారు. తన ఎదుగుదలలో నాగుల్ మీరా ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. చక్కటి తెలుగు భాష తో ప్రసంగాలు చేయటంలో దిట్ట అంటూ కొనియాడారు. ఈ కాలంలో నాయకుడు కాగానే కొంతమంది విర్రవీగుతున్నారని అలాంటి వారందరూ క్రమశిక్షణ తో నడిచే నాగుల్ మీరాను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ.షరీఫ్ అమరావతి రాజధాని కోసం శాసనమండలి లో ఆయన పోరాటాన్ని గుర్తుచేస్తూ తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో పాటు విలువలు వున్న నాయకుడు షరీఫ్ అంటూ కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సలహాదారులు షరీఫ్ మాట్లాడుతూ మంచి వాగ్దాటి గల వ్యక్తి నాగుల్ మీరా అంటూ కొనియాడారు. నిబద్ధతతో పనిచేసే నాగుల్ మీరా ఆధ్వర్యంలో నూర్ బాషా దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా నాగుల్ మీరా ఉన్నతమైన పదవులు అలకరించాలని కోరుకున్నారు. ఇక నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.నాగుల్ మీరా మాట్లాడుతూ తనకి ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం ప్రాధాన్యత అన్ని రంగాల్లో వుందన్నారు. ఈ కార్పొరేషన్ డైరెక్టర్లగా జనసేన, బిజెపి లనుంచే కాకుండా టిడిపిలో క్రియశీలకంగా పనిచేసే వారికి అవకాశం ఇవ్వటం జరిగిందన్నారు. ఈ డైరెక్టర్లగా ఎంపికైన వారందరూ నమ్మిన పార్టీలకి అంకిత భావంతో పనిచేశారని పేర్కొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు మెచ్చినటువంటి వారికి డైరెక్టర్లుగా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ



సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. తను పార్టీలోకి వచ్చిన నాటి నుంచి పార్టీ నియమ నిబంధనలు అనుసరిస్తూ, అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటున్నానని తెలిపారు. దూదేకులు పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్నారని వారి చట్ట సభలో అవకాశం కల్పిస్తానని మంత్రి నారా లోకేష్ తనతో చెప్పినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భీమశంకర రావు, నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్స్ బాషా లిమ్రా (జనసేన పార్టీ, రాజమండ్రి), ఇమామ్ హుస్సేన్ ( జనసేన పార్టీ, అనంతపురం), షేక్ బాలాజీ (టిడిపి, కృష్ణాజిల్లా), దూదేకుల దస్తగిరి (టిడిపి, నంద్యాల జిల్లా), దూదేకుల మహబూబ్ ఖాదిం (టిడిపి, నంద్యాల జిల్లా), ఎమ్.పేరు బాబు (టిడిపి, కృష్ణాజిల్లా), షేక్ అల్తాఫ్ (టిడిపి, సర్వేపల్లి (నెల్లూరు)), షేక్ హుస్సేన్ (టిడిపి, బాపట్ల జిల్లా), షేక్ ఇబ్రహీం బాషా (బిజెపి, అనకాపల్లి జిల్లా), షేక్ సుభాన్ (టిడిపి, అల్లూరి సీతారామరాజు జిల్లా), రాళ్లపల్లి షరీష్ (టిడిపి సత్యసాయి జిల్లా (ధర్మవరం)), షేక్ సయ్యద్ అలీ జిన్నా (టిడిపి, పశ్చిమ గోదావరి జిల్లా), షేక్ షకూర్ (టిడిపి, గుంటూరు జిల్లా-ప్రత్తిపాడు), షేక్ సిద్దయ్య (టిడిపి, వినుకొండ-పల్నాడు జిల్లా), నాగూర్ వీరభద్రుడు (టిడిపి, అన్నమయ్య జిల్లా -రాజంపేట) లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన వైస్సార్సీపీ పోరాటం

## 12న మంత్రాలయం లో ప్రజా ఉద్యమ ర్యాలీ

## మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సూచన మేరకు వాల్ పోస్టర్ లను ఆవిష్కరించిన వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి



ఎమ్మిగనూరు **అక్షర విజేత :** ప్రభుత్వ వైద్య కళాశాల ల ప్రైవేటీకరణకు నిరసనగా ప్రజల పక్షాన వైస్సార్సీపీ పోరాటం చేస్తుందని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి. అన్నారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని భీమ నిలయంలో ఈ నెల 12న మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్లను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. సూచన మేరకు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ తేదిన నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రజా ఉద్యమ పోరాటం ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. హాజరకానున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యదర్శి సి. వి. విశ్వనాథ్ రెడ్డి . నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, రమకాంతరెడ్డి, సర్పంచ్ చంద్ర శేఖర్, హనుమాపురం పెద్దయ్య, దేవదానం, పరమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ రద్దు పరచాలని కోటి సంతకాల సేకరణ నిర్వహించిన

## వైయస్సార్సిపి మంత్రాలయం మండల అధ్యక్షులు జి. భీమా రెడ్డి





మంత్రాలయం **అక్షర విజేత :** కర్నూలు జిల్లా.. మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ ను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ జరిగితే వచ్చే నష్టాలను వివరించి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో తమ వంతు మద్దతు తెలపాలని కోరుతూ సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మజ్జిగ గోవిందమ్మ, సర్పంచ్ మేకల సుజాత, ఉప సర్పంచ్ ఉరుకుందు, ఎంపిటిసి సభ్యులు మజ్జిగ నర్సమ్మ, కోసిగి జయమ్మ ముఖ్య నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, రోగప్ప, మజ్జిగ బొజ్జప్ప, శ్రీనివాసులు, నారాయణ, లక్ష్మప్ప, దుబ్బన్న, జట్టి వీరేష్, శంకరప్ప, కురువ ఈరన్న, నాగేష్, రాజు, భీమ, పెద్దయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని చంద్రకళ





మెంటాడ: **అక్షర విజేత :** మెంటాడ మండలం పోరం గ్రామంలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కాదరు చంద్రకళ. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 లాంగ్ జంప్ లో. ద్వితీయ స్థానం సాధించి. 1,2,3,4 తేదీల్లో మధ్య ప్రదేశ్ ఇండర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయింది. ఇండోర్లో జరిగే పోటీల్లో ఆమె ఉత్తమ ప్రతిభ కనపరచాలని హెచ్ఎం నీలాద్రి నాయుడు, పీఈటి కె. తవిట నాయుడు, గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు శ్రీకాకుళం పోటీలలో ఉత్తమ ప్రజలు కనపర్చినందుకు ఆమెను గ్రామస్తులు తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు అభినందించారు. విజయనగరం జిల్లా మొత్తానికి ఒక్క పతకం రావడం. అది పోరం హై స్కూల్ కి వచ్చిందని చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

# నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కమిటీ చైర్మన్ లకు ఘన సన్మానం....



కోటనందూర **అక్షర విజేత :** కాకినాడ జిల్లా,తుని నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా అల్లూరి లోవరాజు ఎంపికయ్యారు. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలతో కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామానికి చెందిన అల్లూరి లోవరాజును తుని నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా,కోటనందూరు మండల నాయి బ్రాహ్మణ సంఘం చైర్మన్ గా అల్లూరి రమణ లను ఎంపిక చేశారు. కాకరాపల్లి ఉపసర్పంచ్ వాసం నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామినీడి కృష్ణార్జున మరియు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణార్జున మాట్లాడుతూ కాకరాపల్లి గ్రామం నుండి వీరు ఎంపిక కావడం హర్షినీయమని నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేసి అభివృద్ధి పథంలో నడిపించి తెలుగుదేశం పార్టీ పురోభివృద్ధికి సహకరించాలని తెలియజేశారు. ఎంపికైన వీరు నాయి బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేస్తామని, పెద్దలు సలహాలు స్వీకరించి ముందుకు సాగుతామని మాకు ఈ అవకాశం కల్పించిన అందరికీ కృతజ్ఞతలు అని తెలియజేశారు. అనంతరం వీరికి గ్రామ ప్రజలు నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పెనుముచ్చు నర్సింగరావు, వాసం చక్రరావు తదితరులు పాల్గొన్నారు.



# యనమలతో భేటీ అయినా ఛాంబర్ ప్రతినిధులు....



కోటనందూరు **అక్షర విజేత :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందిన చాంబర్ ఆఫ్ కామర్స్ కు ఏకాభిప్రాయంతో సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎంచుకోవాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సూచించారు. రాజకీయాలకు చోటివ్వకుండా నూతన కార్యవర్గంలో సమర్ధులకు పట్టం కట్టాలని తనను కలిసిన చాంబర్ ప్రతినిధులతో యనమల పేర్కోన్నారు. మాజీ అద్యక్షుడు పెనుగొండ కామరాజు నేతృత్వంలో తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఇవాళ చాంబర్ ప్రతినిధులు యనమలతో భేటీ అయ్యారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ,మోతుకూరి వెంకటేష్, ఛాంబర్ ప్రతినిధులు కుసుమంచి సత్యనారాయణ కుక్కడపు బాలాజీ,కారుమూరి భద్రరావు,నార్ల రత్నాజీ,తటవర్తి రాజా, దంతులూరి శ్రీనివాసరాజు, దంతులూరి బాబు,దర్శి మోహన్ కృష్ణ, సూరంపూడి చంద్రశేఖర్, పరవాడ తాతబాబు దండెం నాగు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం..



కోటనందూరు. **అక్షర విజేత :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తుని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గలచిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం సోమవారం జరిగినది. చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరావు 12మంది చిన్నారులు చేత చేయించారు. మండలంలో మిగిలి వారు ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్రంలో నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చుఅన్నారు.చిన్నారులు తల్లిదండ్రులను ఇంటి వద్ద చే యా వ్యాయామాలు, పౌష్టికాహారాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు రాంబాబు శ్రీనివాస్ చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### కలెక్టర్ కృతికా శుక్లా





పల్నాడు జిల్లా **అక్షర విజేత :** జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్ నందు సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా , జిల్లాలోని వివిధ మండలాల నుండి తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుండి వివిధ రకాల అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### అన్న క్యాంటీన్ ప్రారంభం



అంతేకాకుండా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కోసం వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా , జాయింట్ కలెక్టర్ సూరజ్ , మరియు నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు కలిసి ప్రారంభించారు. ఈ అన్న క్యాంటీన్ ద్వారా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారులకు భోజన వసతి కలుగుతుందని తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం

## బిగించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




జీలుగుమిల్లి. **అక్షర విజేత :** ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల గుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలుతీసు కుంటామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల గుండా ఖమ్మం, సత్తుపల్లి,హైదరాబాద్,కి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిని ఎంతటి వారైనా సహించేది లేదని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. సోమవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ఇటీవలి కాలంలో కొంతమంది అక్రమదారులు తన పేరును ఉపయోగిస్తూ ఇసుక రవాణా వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని సమాచారం అందిందని పేర్కొన్నారు. ఇలాంటి వారు వెంటనే తగిన చర్యలకు గురవుతారని హెచ్చరించారు. తాను పేరు చెప్పి ఎవరు ఇసుకతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడినా వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఇసుక మాఫియాపై ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆంద్ర పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ దామోదర్



మెంటాడ: **అక్షర విజేత :** మండలంలో ఉన్న ఆంద్ర పోలీస్ స్టేషన్ ను ఎస్పీ దామోదర్ ఈరోజు (సోమవారం) సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లో ఉన్న ప్రాపర్టీని, దస్త్రాలను, వివిధ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, సైబర నేరాలు పై అవగాహన కలిగి ఉండాలని



అన్నారు, వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాల వివరాలను, మహిళలపై జరిగేవివిధ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని వాటిని నియంత్రించాలని అన్నారు. కమ్యూనిటీ పోలీస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి, మహిళా పోలీసులు, ఆంద్ర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో

## అభివృద్ధి పనుల వేగవంతం. ఆంజనేయ రెడ్డి



రామకుప్పంఅక్షర విజేత : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రామకుప్పం మండలం టిడిపి మాజీ అధ్యక్షులు సి .ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామకుప్పం పంచాయతీ మిట్టపల్లి వద్ద గల ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నుండి ప్రభుత్వ ఉపాధి హామీ కార్యాలయం మరియు స్త్రీ శక్తి భవనం వరకు నూతనంగా మంజూరైన సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో అభివృద్ధి లేక కుప్పం నియోజకవర్గం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొందని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కుప్పం నియోజకవర్గం సర్వతోముఖ అభివృద్ధితో పాటు పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టి యువత మరియు రైతుల పాలిట చంద్రబాబు దేవుడిగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుప్పం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సీతాపతి, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహులు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, కుప్పం ఏరియా ఆసుపత్రి అడ్వైసింగ్ కమిటీ మెంబర్ విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కేశవరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయప్ప, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నందవరం లో ఉన్న రెయిన్బో పాఠశాలను సీజ్ చేయాలి

### కర్నూల్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు



ఎమ్మిగనూరు **అక్షర విజేత :** నందవరం మండలం లో ఉన్న రెయిన్బో పాఠశాల ను సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది , ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ లు జిల్లా కలెక్టర్ సిరి కి వినతిపత్రం ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ఉన్నటువంటి రైన్బో పాఠశాలకు ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేవని, ముఖ్యంగా పాఠశాల మీద నుండి విద్యుత్ తీగల వెళ్లడం జరిగింది పాఠశాల రేకుల షెడ్లు లో నడపడం వలనా ఆ రేకుల షెడ్లకు విద్యుత్ తీగల కేవలం రెండు అడుగు దూరం మాత్రం ఉందని వర్షాలు గాని ఈదురు గాలులు వస్తే ఆ విద్యుత్ తీగలు రేకుల షెడ్లు తాకే అవకాశం ఉందని దాని వల్ల పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులను ఇరుకు గదులలో రేకులు షెడ్లు కింద కూర్చోబెట్టడం జరుగుతుంది అని అదేవిదంగా పాఠశాలలో 400 మంది విద్యార్థుల కోసం కేవలం నాలుగు మరుగుదొడ్లు మాత్రం ఉన్నాయని. పాఠశాలలో బస్సులకి ఫిట్నెస్ లేవని అలాగే ఆటోలో వ్యాన్లులో విద్యార్థుల ను తరలిస్తారని అదేవిధంగా సరైన వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులు నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది. ఈ విషయంపై గతంలో విద్యాధికారులకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు అన్నారు. అనంతరం కలెక్టర్ దానికి సానుకూలంగా స్పందించి డీఈవో కి మరియు విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## చిలకలూరిపేటనారాయణ స్కూల్ లో

## స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం



చిలకలూరిపేట **అక్షర విజేత :** నారాయణ స్కూల్ చిలకలూరిపేట లో నవంబర్ 7 నుంచి 8 వరకు స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రులు ముందుంచి ప్రదర్శించారు. ప్రధాన అతిథిగా ప్రిన్సిపాల్ కే. శేషగిరి రావు కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగవర్ధిని, జెడ్ సి ఓ గౌసియా ఏ జి ఎం లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు విద్యార్థులు తమ తరగతుల్లో చేసిన ప్రాజెక్టులు అసైన్మెంట్లు మరియు క్రియేటివ్ వర్క్ ను తల్లిదండ్రుల ముందుంచారు ప్రతి విద్యార్థి తన నేర్చుకున్న అంశాలను ఆత్మవిశ్వాసంతో వివరించారు తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనలను ఎంతో ఆసక్తిగా వీక్షించి ప్రిన్సిపాల్ కితమ అభిప్రాయాలు అందజేశారు వారు ఈ ఎస్ ఎల్ సి కార్యక్రమం ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు ధైర్యం మరియు నేర్చుకునే విధానం మెరుగవుతున్నాయని ప్రశంసించారు. చివరగా ప్రిన్సిపాల్ కె శేషగిరి రావు ఎస్ ఎల్ సి ప్రాముఖ్యతను వివరించి విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు

## కార్తీక మాసం సందర్భంగా

### మంత్రాలయంలో ని శ్రీ అభయ ఆంజనేయ స్వామి సన్నిధానంలో పవిత్ర ధాత్రి హెూమం నిర్వహించి నా

### హెచ్ హెచ్ శ్రీ స్వామీజీ



మంత్రాలయం **అక్షర విజేత :** హెచ్. హెచ్. శ్రీ స్వామీజీ శ్రీ బ్రహ్మ కరార్చిత శ్రీ మూల రామదేవర పూజలు నిర్వహించి అనంతరం ధాత్రీ హెూమం పూర్ణాహుతి నిర్వహించారు. హెూమం అనంతరం శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు, శ్రీ మఠం సిబ్బంది, మంత్రాలయం వాసులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.



## నిత్యశ్రీ , నాగ వెంకట గోపీచంద్ లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య



నాదెండ్ల **అక్షర విజేత :** నాదెండ్ల వాస్తవ్యులు జంపాల రామ్మూర్తి మనమరాలి మనుమడి నూతన వస్త్ర బహుకరణ వేడుక నాదెండ్ల గ్రామంలోని శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మండపం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై చిన్నారులు నిత్యశ్రీ , నాగ వెంకట గోపీచంద్ లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఈ వేడుకలో వారి వెంట నల్లమోతు బాబు, నల్లమోతు వెంకట రామయ్య , నల్లమోతు నారాయణస్వామి, జంపాల మధు , దేవభక్తుని హనుమంతరావు ,దేవభక్తుని రవీంద్రబాబు , శ్రీధర్ బాబు , నల్లమోతు సురేంద్ర , నల్లమోతు సుబ్బారావు , నెల్లూరి శేఖర్, తదితరులున్నారు.

## ఆంధ్రప్రదేశ్ సగర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి సూరిబాబును నామినేటెడ్ చేసిన యనమల......



కోటనందూరు **అక్షర విజేత :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం సామాన్య కార్యకర్త సేవలను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడం యనమల స్పెషాలిటీ. పైరవీలుకు తావులేదు. కష్టానికి తగిన ప్రతిఫలం యనమల నాయకత్వంలోనే సాధ్యమని మరో సారి రుజువైంది సరైన సమయంలో సరైన పదవి. తాజాగా ఓ సామాన్య కార్యకర్త అందులోనూ ఆటో డ్రైవర్. అతడే ములికి సూరిబాబు. ఇతని సేవలను గుర్తించిన పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సిఫార్సు మేరకు తుని మండలం హెచ్ కొత్తూరు గ్రామానికి చెందిన ములికి సూరిబాబు ను ఆంధ్ర ప్రదేశ్ సగర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పదవికి నామినేట్ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని సీనియర్ నేతలు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి తెలిపారు. సూరిబాబు నియామకం పట్ల టీడీపీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి ఈపదవికి ఎంపిక చేసిన మాజీ మంత్రి వర్యులు యనమల రామకృష్ణుడు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య లకు ములికి సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా ఉరుసు నిర్వహణపై కలెక్టర్ సమీక్ష సమావేశం



**అక్షర విజేత :** మైలవరం విజయవాడ రూరల్ రిపోర్టర్ లక్షలాది భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని శాఖల అధికారులతో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించనున్న కలెక్టర్ ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా 429వ ఉరుసు మహోత్సవాలు డిసెంబర్ 29, 30, 31 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవ ఏర్పాట్ల పై విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని), మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య,సోమవారం నాడు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శా తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉరుసు మహోత్సవానికి లక్షలాదిగా వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు, భద్రత ప్రమాణాలు,ఇతర అంశాలపై చర్చించారు. అస్థాన పీఠాధిపతులు సూఫీ అల్తాఫ్ బాబా ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి, ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అనే పలు అంశాలపై చర్చించారు. ఏర్పాట్లపై ముఖ్యంగా రోడ్లు, త్రాగునీరు,పారిశుద్ధ్యం, కాలినడకదారి, వాహనాల పార్కింగ్,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి భద్రత, అంశాలపై త్వరలో అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ లక్ష్మి శా నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షూబ్లీ, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణా రావు ఐపిఎస్



పల్నాడు జిల్లా **అక్షర విజేత :** ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 148 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. రాజుపాలెం మండలం నెమలిపురి గ్రామానికి చెందిన సింగంరెడ్డి శేఖర్ రెడ్డి అను అతను ధాన్యం బ్రోకరేజ్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు, అతని వద్ద నుండి పిడుగురాళ్ల అయ్యప్ప నగర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు ది.25/03/2025 వ తేదీన 14 టన్నుల 970 కేజీలు(సుమారు 202 బస్తాలు) ధాన్యం కొనుగోలు చేసినట్లు, వారు ఫిర్యాది కి 4,73,000/- రూపాయలు ఇవ్వవలసి ఉండగా, మూడు నెలల క్రితం 90 వేల రూపాయలు మరియు మరియొక నెల 1,00,000/- రూపాయలు మొత్తం 1,90,000/- రూపాయలు ఇచ్చినట్లు, మిగిలిన డబ్బులు 2,83,000/- రూపాయలు ఇవ్వకుండా నీకు దిక్కున చోట చెప్పుకో అని అసభ్యకరంగా తిడుతున్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. మార్టూరు మండలం బొల్లాపల్లి గ్రామానికి చెందిన సితారి. అంకరాజు అను అతను రొంపిచర్ల గ్రామంలో గల సుబ్బారెడ్డి కాలనీలో గల బంధువుల వద్దకు వచ్చిపోతూ ఉంటున్నట్లు,అయితే సుబ్బారెడ్డి కాలనీ నివాసి అయిన రేవల్లి శ్రీను,అతని భార్య సంతోషి, వారి కుమారుడు బాల స్వాములు రిజిస్టర్ చిట్స్ వేస్తున్నామని కావున చీట్లు వేయమని అడగగా ఫిర్యాది వారి మాటలు నమ్మి రెండు చీటీ పాటలు వేసినట్లు, సదరు చీటీ పాటలు అయిపోయిన తర్వాత కూడా వాటి తాలూకు డబ్బులు ఫిర్యాదికి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను గట్టిగా అడుగగా వారు వారి తాలూకు చిలకలూరిపేట లోని 28 వ వార్డులో శ్రీను భార్య సంతోషి కి జగనన్న కాలనీలో ఇచ్చిన ప్లాటును ఫిర్యాది కి విక్రయ స్వాధీన అగ్రిమెంటు రాసి చీటీ పాటల పైకం కింద ఇచ్చినట్లు, ఆ తదుపరి ఫిర్యాదుకి తెలియకుండా పై ముగ్గురు ఫిర్యాది కు వ్రాసి ఇచ్చిన ప్లాటును నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామ నివాసి ఆయన కోటపాటి అంకయ్య కు కూడా స్వాధీన అగ్రిమెంటు రాసి అతనికి మరియు ఫిర్యాది ఇద్దరికీ పట్టాలు ఒకరికి చేతి వ్రాతతో వ్రాసిన పట్టా,మరొకరికి ప్రభుత్వం ఇచ్చిన పట్టా ఇచ్చినారు. ఈ విధంగా ఒకే ఆస్థిని ఇద్దరికీ వ్రాసి ఇచ్చి మోసగించినట్లు, అదేమని ఫిర్యాది రేవల్లి శ్రీను, అతని భార్య సంతోషి నీ అడగగా వారి కుమారుడైన బాలస్వామి ఫిర్యాదు మీద ఎగబడుతూ దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు, అంతేగాక రేవల్లి శ్రీను మేనమామ అయిన కప్పెర పెద్దలు ఫిర్యాది కు ఫోన్ చేసి ఎక్కడ ఉంటే అక్కడ డబ్బులు అడుగుతున్నావంట అని తిడుతున్నట్లు, పై వారి వద్ద నుండి సుమారు పది లక్షల రూపాయల నగదు ఫిర్యాది కి రావలసి ఉండగా, డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. నాదెండ్ల మండలం కనపర్రు శివారు మైనంపాడు కాలనీకి చెందిన మణిబాబు అనువర్తనం కూలి పనులు చేసుకునే జీవన సాగిస్తున్నట్లు గత కొంతకాలం చిలకలూరిపేట పట్టణానికి చెందిన శక్తి రోజు షేక్ నాగర్ వల్లి అనువారు మైనంపాడు కాలనీ లోని వారికి లోను ఇప్పిస్తామని ఇంటింటికి తిరిగి మేము ఎల్ మరియు టికంపెనీ వర్కర్లము. తక్కువ వడ్డీకి లోన్లు ఇప్పిస్తామని చెప్పి అతనిని నమ్మి ఫిర్యాది లోను అడగగా వారు ఫిర్యాదు యొక్క ఆధార్ కార్డు పాన్ కార్డు బ్యాంక్ అకౌంట్ చూసి మీకు సివిల్ బాగుంది మీకు లోన్ వస్తుందని చెప్పి ఫిర్యాదు మొబైల్ తీసుకుని లాగిన్ చేసి డీటెయిల్స్ మొత్తం ఎంటర్ చేసామని చెప్పి మూడు రోజుల తర్వాత పెద్ద సార్లు వచ్చి ఎంక్వయిరీ చేసి లోను ఇస్తారని చెప్పినట్లు కానీ పెద్ద సార్లు రానట్లు, కొన్ని రోజుల తర్వాత ది.17/09/2025 న క్రెడిట్ బీ,03/10/2025 వ తేదీన మనీ వ్యూస్ అనే బ్యాంకులనుండి ఫిర్యాదుకు ఫోను చేసి ఈఎంఐ కట్టమని మెసేజ్ పెట్టినట్లు, ఫిర్యాదు బ్యాంకుకు వెళ్లి చెక్ చేసుకోగా 30,000/- రూపాయలు ఫిరోజ్,నాగర్ వలి తీసుకుని వెంటనే వేరే ఎకౌంటు ట్రాన్స్ఫర్ ట్రాన్స్ఫర్ చేసుకొని మోసం చేసినందుకు గాను చట్టపరమైన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. పిడుగురాళ్ల కు చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ బీకాం డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నట్లు, ఫిర్యాది ఉద్యోగం కొరకు ఎన్నో ప్రయత్నాలు చేసి ఖాళీగా ఉండగా ఫిర్యాదికి తెలిసిన వ్యక్తి ద్వారా పిడుగురాళ్ల పట్టణంలోని కళ్యం టౌన్ షిప్ నందు నివాసం ఉంటున్న ఒక వ్యక్తి పరిచయమైనట్లు, అతను కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నానని పరిచయం చేసుకుని ఏదైనా జాబ్ కావాలంటే సంప్రదించమని తన ఫోన్ నెంబరు ఇవ్వగా, ఫిర్యాది ఉద్యోగం కోసం వెళ్లి అతనిని కలువగా రష్యా దేశం నందు తనకు తెలిసిన వ్యక్తుల వద్ద ఉద్యోగాలు ఉన్నాయని చెప్పి, ఫిర్యాది కు బిజినెస్ వీసా ద్వారా 4 లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని రష్యా పంపినట్లు, కానీ అక్కడికి వెళ్లిన తరువాత ఆ వ్యక్తి చెప్పిన వ్యక్తులు ఎవరు ఫిర్యాది కి జాబ్ ఇవ్వనందున అక్కడ ఉండటానికి ఖర్చులు భరించలేక స్వగ్రామమైన పిడుగురాళ్ల కు తిరిగి వచ్చినట్లు, కావున ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదికి జాబు ఇప్పిస్తానని చెప్పి నాలుగు లక్షల రూపాయలు తీసుకుని మోసం చేసిన వ్యక్తి పై తగు చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. నరసరావుపేట కు చెందిన దారా.స్టీఫెన్ అను అతను రెండు నెలల క్రితం అనగా ది ఆగస్టు.25 .2025 వ తేదీన ఫిర్యాది ఫోన్ కు గుర్తు తెలియని వారు కాల్ చేసి వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశం ఇస్తామని చెప్పినట్లు, మొదట వారు రివ్యూలు ఇవ్వడం ద్వారా డబ్బులు సంపాదించవచ్చునని చెప్పినట్లు, ఆ రోజు వారు చెప్పిన విధంగా మూడు నెంబర్లకు 3000/-,7000/-, 18,300/- రూపాయలు పంపినట్లు, తరువాత వారు ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బులు అడగడంతో ఫిర్యాది కు అనుమానం వచ్చి తాను మోసపోయానని తెలుసుకొని వెంటనే అన్ని లావాదేవీలు ఆపి వేసినట్లు,అయితే గత నెల 24 వ తేదీన ఫిర్యాది యొక్క బ్యాంకు ఖాతా ఫ్రీజ్ అయినదని ఫిర్యాదిని మోసం చేసిన వారే సైబర్ క్రైమ్ ఎం.హెచ్ ఏ పోర్టల్ లనందు కేసు పెట్టి ఫిర్యాది ఖాతాను ఫ్రీజ్ చేసినందుకు గాను తన ఖాతాను అన్ ఫ్రీజ్ చేసి న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.

## ప్రజా సమస్యలపై కాలనీవాసులతో కలసి జలమండలి కార్యాలయానికి వెళ్ళిన : కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




హయత్ నగర్ : హయత్ నగర్ డివిజన్ కుమ్మరి కుంట పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి కాలనీలో వర్షాలు పడినప్పుడల్ల భూగర్భ డ్రైనేజ్ మాన్యువల్స్ తరచూ ధ్వంసం అవడంతో మురుగునీరు కుమ్మరి కుంటలోకి చేరిపోతుంది. దీంతో పరిసర కాలనీల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్రమైన దుర్వాసనతో పాటు దోమల బారి కారణంగా ప్రతి సంవత్సరం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని కోరుతూ, నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కుమ్మరి కుంట పరిసర ప్రాంతాల్లోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో కలిసి హయత్ నగర్ లోని జలమండలి జనరల్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులతో భేటీ అయి, గత కొంతకాలంగా నిలకడగా కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్యలను వివరంగా తెలియజేస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మాన్యువల్‌లు ధ్వంసమవ్వడానికి కారణాలను గుర్తించి, శాశ్వత మరమ్మత్తులు చేయాలని, మురుగు నీరు కుంటలోకి చేరకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అలాగే సంబంధిత కాలనీల్లో డ్రైనేజ్ లైన్లను పునర్నిర్మించి, అవసరమైన చోట్ల కొత్త మాన్యువల్స్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ ఈ సమస్యపై జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కుండా పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు మరియు బిజెపి జిల్లా నాయకులు పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డి ఎస్ రెడ్యా నాయక్



మహబూబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య మరిపెడ మండలం బొత్తల తండా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బత్తల తండా కు చెందిన బోడ రాందాస్ నాయక్ లక్ష్మీతార ల కుమారుడు విజయ్ వెడ్స్ సంధ్య ల రిసెప్షన్ బొత్తలతండాలో జరిగింది ఇట్టి రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యా నాయక్ గారు ఈకార్యక్రమంలో గుడిపూడి నవీన్ డి ఎస్ రవిచంద్ర గుగులోతు వెంకన్న రామడుగు అచ్యుత్ రావు పానుగోతు వెంకన్న పరశురాములు జాటోతు బాలాజీ వస్రాం పేపర్ శ్రీను మక్సుద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



గన్నేరువరం, నవంబర్ 10 (రమేష్ రిపోర్టర్):- కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన బోయిని మల్లేశం తండ్రి కొమురయ్య వయసు 45 సంవత్సరాలు తెనుగు కులానికి చెందిన వ్యక్తి అప్పులు కట్టలేక తనకు ఆర్థిక ఇబ్బందుల వలన తేదీ 5. 11.2025 రోజున పురుగుల మందు తాగి ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేదీ 10.11.25 రోజున రాత్రి మృతిచెందగా మృతుడి భార్య బోయిని సరవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

## బయ్యారం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

### ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు

### ఎస్ఎఫ్ఐ బయ్యారం మండల నాలుగో మహాసభకు నిర్వహణ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్ 12 మందితో ఎస్.ఎఫ్.ఐ నూతన మండల కమిటీ, అధ్యక్ష,కార్యదర్శులుగా గోపిచంద్ ,నిఖిల్ ఎన్నిక ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ బయ్యారం మండల ఇన్చార్జ్ గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు కొడవండ్ల ఉదయ్ మండల నాయకులు వినయ్,ప్రకాశ్,ముఖేష్,అవినాస్,యాకన్న తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సంతాప సందేశం



మహబూబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ గారి ఆకస్మిక మృతి పట్ల ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" రచయితగా, తెలంగాణ సాహితీ ప్రపంచానికి అందెశ్రీ గారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మరణం తెలంగాణ సాహితీ వేదికకు తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో "జయ జయహే తెలంగాణ" గేయం కోట్లాది ప్రజల హృదయాల్లో జ్వాల రేపిందని గుర్తుచేశారు. అందెశ్రీ గారితో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించిన డాక్టర్ రామచంద్రనాయక్ గారు ు రాష్ట్ర గీతం రూపకల్పన సమయంలో ఆయనతో పంచుకున్న ఆలోచనలు, సాహిత్య పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని గుర్తుచేశారు. తెలంగాణ సాహితీ శిఖరం కూలిందని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. అందెశ్రీ గారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో కబ్జా కు గురవుతున్న సీలింగ్ భూములు

అడవులను నరికి వేస్తూ కబ్జాదారులు ప్రైవేటు కార్పొరేట్ సభ్యులు అడవులను చేరబట్టడం తో పాటు నాగర్ కర్నూలు జిల్లాలో 82,000 ఎకరాల అటవీ భూములు ఫారెస్ట్, రెవిన్యూ అధికారుల మధ్య సమన్వయం లేక నలుగుతున్నాయి అని అధికారుల ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యాలు వారి అండదండలతో సీలింగ్ భూములు

### ఫారెస్ట్ భూములు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము లో నానాటికి కనుమరుగవుతున్నాయి.

ప్రకృతి సహజ సిద్ధ మైన అడవులతో కృష్ణా నది నీటి ప్రవాహం తో కోనసీమను తలపించే ప్రకృతి రమణీయ దృశ్యాలతో ఇన్నాళ్లు పలువురి ప్రజలకు, పర్యాటకులకు కనువిందు చేస్తున్న కొల్లాపూర్ ప్రాంతంలోని అడవులను సీలింగ్ భూముల పై కార్పొరేట్ శక్తులు ప్రైవేటు వ్యక్తులు కన్నేసి కొల్లాపూర్ ప్రాంతంలోని అటవీ భూములను అడవులను సీలింగ్ భూములను అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అండదండలతో కబ్జా చేస్తూ అటవీ ప్రాంతాలలో తమ ప్రైవేటు వ్యాపారాలను కొనసాగించుకుంటే ఎవరు అడిగే దిక్కు దివానము లేదని భావించిన ప్రైవేటు వ్యక్తులు కబ్జా దారులు అధికార పార్టీ నాయకుల ప్రజాప్రతినిధుల అండదండలతో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అడవుల పై కన్నేసి దేగల వాలుతూ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఆధునిక యంత్రాలతో రాత్రులు పగలు అనగా అడవులను నరికి వేస్తూ అటవీ ప్రాంతాలను తమ వ్యాపారాలకు అణువుగా చదునుగా చేసుకుంటున్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము లోని వివిధ ప్రాంతాలలో ఉన్న అడవులను నరికి వేస్తూ అడవులను చదును చేస్తూ సీలింగ్ భూములను కబ్జా చేస్తూ ప్రైవేటు వ్యక్తులు తమ వ్యాపారాల కొరకు అడవులను నాశనం చేస్తుంటే పులుల అభయారణ్యము గా అలాగే వన్యప్రాణుల మనుగడకు సురక్షిత ప్రాంతం గా ఉన్న కొల్లాపూర్ లోని అడవులలో ఆవాసాలు ఏర్పరుచు కొని జీవించే పులులు , జింకలు చిరుతలు ఇలా రకరకాల వన్యప్రాణులు తమ మనుగడకు ఏర్పడుతున్న ముప్పులను గుర్తించి కొల్లాపూర్ ప్రాంతం లో ప్రవహించే కృష్ణా నది తీర గ్రామాలలోకి పంట పొలాలలోకి భయభ్రాంతులతో వస్తూ పంట పొలాలను నాశనం చేస్తున్నాయని కొల్లాపూర్ ప్రాంతము లోని కృష్ణా నది తీర గ్రామ ప్రజలు రైతులు ఆందోళన భయాలను వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ ప్రాంత ప్రజా ప్రతినిధులకు అధికార పార్టీ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా పర్యావరణాన్ని కాపాడడానికి, ప్రకృతి సమతుల్యతను కాపాడడానికైనా రోజురోజుకు కబ్జాదారులు ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులు శక్తులు అడవులను చెరబట్టి నాశనము చేస్తున్న సంఘటనలకు వ్యతిరేకం గా పోరాడడానికి సిద్ధం గా ఉండాలని, అడవుల పరిరక్షణకు కూడా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో తగిన ఏర్పాట్లను చేయాలని రోజురోజుకు అంతరించిపోతున్న కొల్లాపూర్ ప్రాంతం లోని అటవీ భూములను అడవులను చూస్తున్న కొల్లాపూర్ ప్రాంతవాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## మానసికంగా సరిగా లేని వృద్ధుడు మిస్సింగ్



చైతన్య పురి : యాకన్న మానసికంగా సరిగా లేని వృద్ధుడు ఇంటి నుండి బయటకు వెళ్లి మిస్సయినా ఘటన చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరధి లో జరిగింది. సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.... తాతరి నర్సయ్య (65) గత నెల వ్యక్తి ఇంటినుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడం తో చుట్టుప్రక్కల బంధువుల వద్ద వెతికిన దొరకపోవడం తో అతని కొడుకు పోలీసులను ఆశ్రయించడం తో కేసు నమోదు చేశామని,ఆచూకీ తెలిసిన వారు 8712662358, 7901118768 నంబర్లకు సంప్రదించలన్నారు

## కొండాపూర్లో పాడి రైతుల డైరీ పామ్ లను సందర్శించిన జాతీయ పశు వైద్యుల బృందం



గన్నేరువరం,: గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామంలో పాడి రైతులకు వర్షాల వలన బాగా నష్టం వాటిల్లి జబ్బున పడినందున వైరస్ గాలి కుంట వ్యాధి ప్రతి రైతు పాడి రైతు ఇంజక్షన్ వేపిచ్చుకోకోవాలి జాతీయ పశు వైద్యుల నివారణ భాగంగా గునుకుల కొండాపూర్ గుండ్లపల్లి విజిట్ చేయడం జరిగింది. ఈసందర్భంగా కరీంనగర్ డివి హెచ్ఓ డాక్టర్ లింగారెడ్డి, డాక్టర్ సురేందర్,వీఎస్ కె విజయభాస్కర్, ఎల్ఎస్ఏ డైరీ పామ్ సందర్శించడం పాడి రైతుల దగ్గరికి వెళ్లి వాళ్ళ సమస్యలు టీకాలు వేయించుకోవాలని పాడి రైతులు దేశానికి వెన్నుముకని లింగారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జాగిరి శ్రీనివాస్ గౌడ్, వి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్



హయత్ నగర్ : : యాకన్న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచర్స్ రెచ్చిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఈరోజు మధ్యాహ్నం ఇష్టకామేశ్వరి నగర్ రోడ్ నెం: 1 లో కరికాల ముత్తమ్మ (70) వృద్ధ మహిళా ఇంటిముందు కుర్చీ పై కూర్చొని ఉండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి రెండున్నర తులాల పుస్తెలతాడు లాక్కొనివెళ్లారని బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమని తెలిపారు.

## అందేశ్రీ గారికి మహిళా సమాఖ్య నివాళులుజి



హైదరాబాద్. : ప్రముఖ విప్లవకవి వాగ్గేయకారుడు అందే శ్రీ మరణం చాలా బాధాకరం జయ జయహెూ గీతాన్ని తెలంగాణ ప్రభుత్వం అ ది, కా రి క ం గా ప్రకటించింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అయ్యింది అందే శ్రీ వామపక్ష పక్షపాతి తెలంగాణ వేగుచుక్క రాలిపోవడం ప్రగతిశీల ఉద్యమాలకు. కళా ప్రపంచానికి తీరని లోటు. వారి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పశ్య పద్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదా లక్ష్మి, ఉపాధ్యక్షురాలు %ా%. ఛాయా దేవి, సహాయ కార్యదర్శి ఎండ్ షైమీద

# బుజ్జగింపులు, బెదిరింపులు



మైనారిటీల పట్ల నిజమైన అభిమానం ఉండటం వేరు. వారిని వాడుకుని వదిలేయడం వేరు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి తరహాకు చెందిన నేత అయితే, కాంగ్రెస్ రెండో రకానికి చెందిన పార్టీ అని చెప్పాలి. స్వరాష్ట్రాన్ని సాధించి, ఆపై సారథిగా బాధ్యతలు వహించి అన్నిరంగాలను అంగలు వేయించిన చరిత్ర కేసీఆర్‌ది. మైనారిటీలకు మన సమాజంలో ఉన్న స్థానమేమిటో, వారి స్థితిగతులేమిటో సరైన అవగాహన ఉన్న నేత కనుకనే నిజమైన, నిఖార్సయిన అభ్యున్నతికి పునాదులు వేశారు. నిరుపేద మైనారిటీలను దృష్టిలో పెట్టుకుని ఆయన అనుసరించిన విధానాలు, అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శమైనవి. 2014కు ముందు, తర్వాత పరిస్థితులను బేరీజు వేసుకుంటే మనకు కేసీఆర్ తెచ్చిన మార్పు ఏమిటో కండ్లకు కడుతుంది. కేవలం డజనుకు పరిమితమైన మైనారిటీ గురుకులాల సంఖ్య బీఆర్ఎస్ పాలనలో పదహారింతలు పెరిగి 192కు చేరుకున్నది. విద్యార్థుల సంఖ్య 5,760 నుంచి 97,920కు పెరగడం మైనారిటీ బిడ్డలకు చదువు ఎంతగా అందుబాటులోకి వచ్చిందనేది తెలియజేస్తున్నది. మైనా రిటీ పిల్లలకు విదేశాల్లో ఉన్నత చదువుల కోసం సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద 2,210 మందికి రూ.20 లక్షల చొప్పున సమకూర్చారు. 2013-14లో మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన నిధులు కేవలం రూ.509 కోట్లు కాగా, తొమ్మిదిన్నరేండ్ల కాలం లో కేసీఆర్ ప్రభుత్వం రూ.పది వేల కోట్లు ఖ ర్చు చేసింది. తలసరి కేటాయింపులో యూపీతో సహా దేశంలోని ఇతర ఏ రాష్ట్రమూ తెలంగాణ దరిదాపులో లేకపోవడం గమనార్హం. మైనారిటీల కోసం బహుముఖ వ్యూహంతో కేసీఆర్ సర్కారు విభిన్నమైన చర్యలు చేపట్టింది. మౌజమ్, ఇమామ్‌లకు నెలనెలా రూ.5 వేలు చెల్లించింది. నిరుపేద మైనారిటీ కుటుంబాల్లో ఆడబిడ్డల పెండ్లి భారం కారాదనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన షాదీ ముబారక్ పథకం అపూర్వమైనది. ఒక్కో బేటీ (బిడ్డ) పెండ్లి కోసం రూ.లక్షా నూటపదహార్లు చొప్పున రూ.2,258 కోట్లు అందజేసింది. 2,68,230 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు. రంజాన్ వేడుకలను ఏటా అధికారికంగా నిర్వహించి కేసీఆర్ సర్కార్ 'తోఫా'లను అందజేసింది. ఓబీసీ ముస్లిం మైనారిటీ వర్గాల వారికి రిజర్వేషన్లను 4 శాతం నుంచి ఏకంగా 12 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కింది. పెదవితీపి మాటలతో సరిపెట్టకుండా మైనారిటీ సంక్షేమాన్ని కేసీఆర్ ఆచరణలో చేసి చూపించారు. మైనారిటీలపై నిజమైన ప్రేమంటే ఇదీ. సుదీర్ఘకాలం కేంద్రంలో, రాష్ట్రంలో అధికా రం చెలాయించిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు ఏం చేసిందనేది పెద్ద ప్రశ్న. ఒకవేళ ఏదైనా చేసి ఉంటే మైనారిటీలు అంతటి దీనస్థితిలో ఎందుకున్నారనేది మరో ప్రశ్న. చెప్పుకోవాలంటే కేసీఆర్ తెచ్చిన షాదీ ముబారక్ వంటి పథకం ఇన్నేండ్లలో ఒక్కటంటే ఒక్కటి ప్రవేశపెట్టలేదు. బుజ్జగింపు రాజకీయాలతోనే మైనారిటీల ప్రయోజనాలను బలిపెట్టింది. వేలంపాట తరహాలో కేసీఆర్ ఇచ్చినదానికంటే ఎక్కువ ఇస్తామని మ్యానిఫెస్టోలో ఊరించి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ తనదైన శైలిలో చేయిచ్చింది. కేసీఆర్ ఇచ్చినవీ ఇవ్వకుండా మొండిచేయి చూపింది. అలాంటిది ఇప్పుడు ఉపఎన్నికల్లో ఓట్లు కాజేసేందుకు ముస్లింలను మరోసారి రకరకాలుగా ఊరిస్తున్నది. అయినా దారికి రారేమోననే అపనమ్మకంతో బెదిరింపులకు, అవమానాలకు కాంగ్రెస్ తెగబడుతున్నది. ఆత్మాభిమానం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి 'కాంగ్రెస్ హై తో ముసల్మాన్ హై, కాంగ్రెస్ హై తో తుమ్హారా ఇజ్జత్ హై. కాంగ్రెస్ నహీ తో ఆప్ కుచ్ నహీ' (కాంగ్రెస్ ఉంటే ముస్లింలు ఉంటారు. కాంగ్రెస్ ఉంటేనే మీకు ఇజ్జత్ ఉంటుంది. కాంగ్రెస్ లేకపోతే ఏమీ ఉండదు) అనడం ముస్లింల అస్తిత్వాన్ని అవమానించడం తప్ప మరేమీ కాదు. శుష్కప్రియాలు, శూన్య హస్తాలతో మైనారిటీలను ఓటుబ్యాంకుగా మార్చుకుని కాంగ్రెస్ తాను లబ్ధి పొందింది తప్ప, మైనారిటీలకు చేసిందేమీ లేదు. హడావుడిగా ఆఖరి నిమిషంలో అజహరుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టి కుచ్చుటోపీ పెట్టేందుకు సిద్ధమైంది. మైనారిటీలు తమ నిజమైన హితుడెవరో, అవసరం తీరగానే టోకరా ఇచ్చే మోసకారి ఎవరో తెలుసుకోలేనంత అమాయకులు కారు. వారిని ప్రతిసారీ మోసం చేయడం కుదరదని కురువృద్ధ పార్టీ ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిది.

## నూతన వస్త్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

**అక్షర విజేత** :మైలవరం విజయవాడ రూరల్ రిపోర్టర్ ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం మండలంలోని కిలేశపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మువ్వా సాంబయ్య కుమార్తె నూతన వస్త్ర వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సోమవారం పాల్గొన్నారు.చిన్నారి లాస్యను



ఆశీర్వదించి, వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బొమ్మసాని సుబ్బారావు

మైలవరం విజయవాడ రూరల్ రిపోర్టర్ **అక్షర విజేత** : ఎన్టీఆర్ జిల్లా, జక్కంపూడి కాలనీలో కళ్యాణ మండపం నందు, తెలుగుదేశం పార్టీ కార్యకర్త నకిరీ కంటి వెంకటేశ్వరరావు(కొండ) కుమార్తె వివాహ కార్యక్రమానికి,విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక



కార్యదర్శి,బొమ్మసాని సుబ్బారావు,మార్కెట్ యాడ్ చైర్మన్ నర్రా వాసు,మరియు జక్కంపూడి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# టీసీఎస్ లాభం 12,380 కోట్లు

దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ. 60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

సంస్థకు భారత్ నుంచి సమకూరిన ఆదాయంలో 70 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం ఆదాయంలో ఈ వాటా 9 శాతంగా ఉన్నది.

గత త్రైమాసికంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి.

గత మూడు నెలల్లో సంస్థ నుంచి 5 వేల మంది సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలుగా ఉన్నారు.

ఉద్యోగుల వలసలు 13 శాతంగా నమోదయ్యాయి.

ఈ ఏడాది కొత్తగా క్యాంపస్‌ల నుంచి 40 వేల మందిని నియమించుకోనున్న సంస్థ..వచ్చే ఏడాది దీనికంటే అధికంగా రిక్రూట్ చేసుకోనున్నది.

ప్రస్తుత సంవత్సరానికిగాను ప్రతిషేరుకు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను కలుపుకొని మొత్తంగా రూ.76 డివిడెండ్‌ను చెల్లించనున్నది.

## నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్లు
## 528 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, కార్పొరేట్ కంపెనీలు త్రైమాసిక ఫలితాల ప్రకటనల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,206.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 78,206.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 77,542.92 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు స్వల్పంగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 528.28 పాయింట్లు పతనమై.. 77,620.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 162.45 పాయింట్లు తగ్గి 23,526.50 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,175 లాభపడగా.. మరో 2,610 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, బీపీసీఎల్ నష్టపోయాయి. హెచ్‌యూఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, బజాజ్ ఆటో లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు.. ఐటీ, మెటల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, పవర్, రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గుముఖం పట్టాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.86 వద్ద ఉన్నది.

## వారాంతంలో కూడా భారీ నష్టాలు
## ఆల్‌టైం కనిష్టానికి రూపాయి



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు.

### కరెన్సీ బలహీనత

ఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.

### టాప్ 5 లాసింగ్ స్టాక్స్

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా, టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

### ఇక రంగాల వారీగా చూస్తే..

రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.

### ప్పందాలు..

గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియజేసింది. డిష్‌మాన్ కార్బోజెన్ ఎమెసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి. పురవంకర షేర్లు 2.22% తగ్గి రూ. 362.70 వద్ద ట్రేడయ్యాయి. రూ. 700 కోట్ల ఆదాయంతో గృహనిర్మాణ ప్రాజెక్టును నిర్మించేందుకు కంపెనీ బెంగళూరులో 3.63 ఎకరాల భూమిని సేకరించింది.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం
## చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.

**వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్అండ్‌టీ చైర్మన్**



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా



## స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు
## డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు

మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ. 41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

### సిప్‌లు ఆకర్షణీయం

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

### మున్ముందు అనిశ్చిత పరిస్థితులే..

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

### 33 న్యూ ఫండ్ ఆఫర్స్

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకుపైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.

# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

**అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు డౌన్**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేర్లైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.

### సెన్సెక్స్ 30 షేర్లలో..

టాటా స్టీల్, జొమాటో, ఎల్అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది. ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్, ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

### రంగాలవారీగా..

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.



# ఇండియాఏఐతో మైక్రోసాఫ్ట్ జట్టు



## 2026 నాటికి 5 లక్షల మందికి 'ఏఐ'లో శిక్షణ
## మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ చందోక్ వెల్లడి

కేంద్ర ప్రభుత్వానికి చెందిన కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్ట్ 'ఇండియాఏఐ'తో అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంలో దేశంలోని విద్యార్థులు, టీచర్లు, డెవలపర్లు, ప్ర?భుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా మొత్తం 5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ వెల్లడించారు. "భారత్‌లో 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు గత ఏడాదే ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ అందించాం. వచ్చే ఐదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించడం జరిగింది. ఇందుకోసం ఇండియాఏఐ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నాం. ఈ ఒప్పందంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ అందిస్తాం" అని చందోక్ పేర్కొన్నారు. తాజా ఒప్పందంలో భాగంగా మైక్రోసాఫ్ట్ 10 రాష్ట్రాలోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎస్‌టీఐ), ఎన్ఐఈఎల్ఐటీ సెంటర్లలో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్స్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రాల ద్వారా 20,000 మంది టీచర్లకు ఏఐ ఫండమెంటల్స్ శిక్షణ ఇవ్వడంతోపాటు 200 ఐటీఐల్లో 1,00,000 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఏఐ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలాగే, 'ఏఐ క్యాటలిస్ట్స్' పేరుతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు చందోక్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామాల్లో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు లక్ష మంది ఏఐ డెవలపర్లకు మద్దతివ్వనున్నారు. సమాజానికి పనికివచ్చే పరిష్కారాల అభివృద్ధిని ప్రోత్సహించనున్నారు.

### సరికొత్త ఆవిష్కరణల కోసంకృషి చేయాలి: నాదెళ్ల

కృత్రిమ మేధలో సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ కృషి చేయాలని, సొంత ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల అన్నారు. కానీ, ఇందుకు పెట్టుబడుల లేమి ప్రధాన అవరోధమని, ఒక్క పురోగతి మొత్తం స్థితిగతులను మార్చగలదన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఏఐ టూర్ రెండో రోజు (బుధవారం) నాదెళ్ల ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషలు, ఏఐ ద్వారా పారిశ్రామిక పరివర్తనం అంశాల్లో భారత్ గొప్పగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం భారత్ గూగుల్, ఓపెన్ ఏఐ తదితర సంస్థలు అభివృద్ధి చేసిన ఏఐ ఇంజన్లు లేదా ఫౌండేషనల్ మోడల్స్‌ను ఉపయోగించుకుంటోంది.

# మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే!




మెగాస్టార్ చిరంజీవి హీరోగా టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా మన శంకరవరప్రసాద్ గారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి నుంచి వస్తున్న సినిమా కావడంతో పాటూ చిరంజీవితో అనిల్ చేస్తున్న మొదటి మూవీ కావడంతో ఈ మూవీపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకోనున్న చిరూ, అనిల్ ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా అనిల్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే చిరంజీవి సరసన ఏకంగా లేడీ సూపర్ స్టార్ నయనతారను హీరోయిన్ గా ఎంపిక చేసిన అనిల్, ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ తో క్యామియో రోల్ చేయిస్తున్నారు. చిరూ, వెంకీ కలిసి మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారని తెలిసినప్పటి నుంచి ఈ మూవీపై ఆడియన్స్ కు ఎగ్జైట్‌మెంట్ బాగా పెరిగింది. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు శంషాబాద్ లో జరుగుతున్న షూటింగ్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న మన శంకరవరప్రసాద్ గారు 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తి కాగా, రీసెంట్ గానే తాజా షెడ్యూల్ లో విక్టరీ వెంకటేష్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శంషాబాద్ లోని రాజ్ ప్యాలెస్ లో జరుగుతుండగా, శనివారం రోజు చిరంజీవి, వెంకటేష్ తో కాంబినేషన్ సీన్ ను షూట్ చేశారని, మన శంకరవరప్రసాద్ గారులో ఈ ఎపిసోడ్ మెయిన్ హైలైట్ గా నిలవనుందని యూనిట్ సభ్యులు చెప్తున్నారు. టాప్ స్టార్స్.. టాలీవుడ్ లో ఫెయిల్యూర్స్.. మీసాల పిల్ల సాంగ్ కు అద్భుతమైన రెస్పాన్స్ ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి రీసెంట్ గా మీసాల పిల్ల అనే ఫస్ట్ లిరికల్ రిలీజవగా, ఆ సాంగ్ కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మీసాల పిల్ల సాంగ్ ఆల్రెడీ 50 మిలియన్ల వ్యూస్ ను దాటి దేశవ్యాప్తంగా రికార్డు సృష్టించింది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సాంగ్ లో చిరంజీవి తన సిగ్నేచర్ మూమెంట్స్ తో పాటూ మంచి ఎక్స్‌ప్రెషన్స్, ఎనర్జిటిక్ డ్యాన్సులతో ఆడియన్స్ ను



# ఆ ఫాలోయింగ్ వెనుక కారణమేంటి?

అయితే ఒకవేళ వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చడానికి చాలానే టైమ్ పడుతుంది.

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం బాగా ఎక్కువైపోయింది. చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు వయసుతో సంబంధం లేకుండా సోషల్ మీడియాను వాడుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కో సోషల్ మీడియా మాధ్యమాన్ని వాడుతూ టెక్నికల్ గా అప్డేట్ అవుతున్నారు. కాలంతో పాటూ మనం కూడా మారాలని అందరూ ప్రయత్నిస్తుండగా, సెలబ్రిటీలు కూడా సోషల్ మీడియా ద్వారానే తమకు సంబంధించిన అప్డేట్స్ ను అందిస్తూ అభిమానులకు టచ్ లో ఉంటున్నారు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా దాన్ని వెంటనే సంచలనం చేస్తూ నెట్టింట వైరల్ చేస్తుంటారు నెటిజన్లు. ఇప్పుడు అలాంటి ఓ విషయాన్నే నెటిజన్లు పసిగట్టారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రీసెంట్ గా ఒకరినొకరు ఇన్‌స్టా లో ఫాలో అవడం మొదలుపెట్టారనే విషయాన్ని నెటిజన్లు గుర్తించగా, ఈ న్యూస్ ఫ్యాన్స్ లో సెన్సేషన్ ను సృష్టించింది. దీంతో సందీప్, రామ్ చరణ్ కలయికలో త్వరలోనే సినిమా వస్తుందని, బహుశా అందుకే వీరిద్దరూ ఒకరినొకరు ఇప్పుడు ఫాలో అవుతున్నారని అంటూ ఎవరి వార్తలు వారు సృష్టిస్తున్నారు. అయితే వీరిద్దరి కలయికలో సినిమా వచ్చే అవకాశాలున్నాయని గతంలోనే వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరూ ఇలా ఇన్‌స్టాలో ఫాలో అవుతుండటం ఆ వార్తలకు ఆజ్యం పోస్తుంది. మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే! పలు సినిమాలతో చరణ్, సందీప్ బిజీ అయితే ఒకవేళ వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చడానికి చాలానే టైమ్ పడుతుంది. ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్న గ్లోబల్ స్టార్ చరణ్, ఆ తర్వాత సుకుమార్ తో కలిసి సినిమా చేయనున్నారు. ఆ సినిమా పూర్తవడానికి బాగానే టైమ్ పడుతుంది. మరోవైపు సందీప్ కూడా ప్రభాస్ తో స్పిరిట్ చేయాలి, ఆ తర్వాత యానిమల్ పార్క్ చేయాల్సి ఉంది. ఈ రెండింటికీ సందీప్ కు కూడా టైమ్ పట్టనుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా సెట్ అయినా అది సెట్స్ పైకి వెళ్లడానికి మాత్రం ఇంకా టైముంది.

# టాప్ స్టార్స్.. టాలీవుడ్ లో ఫెయిల్యూర్స్..



ఇండస్ట్రీకి ఎక్కువ శాతం మంది ఎంట్రీ ఇచ్చేదే సరైన గుర్తింపు కోసం. డబ్బులు వచ్చే పనులు ఎన్ని ఉన్నా కూడా ఇండస్ట్రీ వైపు ఆసక్తి చూపుతున్నారు అంటే ఖచ్చితంగా ఫేమ్ గురించి ఆలోచిస్తున్నారు అని ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అలానే యాక్టింగ్ మీద విపరీతమైన ప్యాషన్ తో కూడా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చే వాళ్ళు ఉన్నారు. అయితే వాళ్లలో కొంతమంది సక్సెస్ అవుతారు. ఇంకొంతమంది సక్సెస్ కోసం ట్రై చేస్తూనే ఉంటారు. కేవలం ఒక లాంగ్వేజ్ లోనే సినిమాలు చేయడం కాకుండా మిగతా లాంగ్వేజ్ లో కూడా రాణించిన హీరోయిన్లు ఉన్నారు.అలా తెలుగులో ‘ ఈ రోజుల్లో’ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఆనంది. ఆ తరువాత తమిళ్ సినిమాల్లోనే మంచి గుర్తింపు సాధించుకుంది. వెట్రి మారన్, మారి సెల్వరాజ్ వంటి దర్శకుల తో కూడా పనిచేసింది తెలుగు హీరోయిన్ ఆనంది. అలానే చాలామంది బాలీవుడ్ ఇండస్ట్రీలో పరిచయం అవుతూ తెలుగులో తమను తాము ప్రూవ్ చేసుకోవాలి అనే ఉద్దేశంతో తెలుగు సినిమాలు కూడా చేస్తారు.కానీ అన్నిసార్లు అది వర్కౌట్ కాదు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు బాలీవుడ్ లో కంగనా రనౌత్ కు ఏ రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అయితే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగులో కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా తెలుగులో అప్పుడు ఊహించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అందుకనే తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ఎక్కువగా నిలబడలేకపోయారు కంగనా. ఇక ప్రస్తుతం మాత్రం ఏ లాంగ్వేజ్ లో సినిమా చేసినా అన్ని భాషలకి రీచ్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే! ఎన్నో అద్భుతమైన సినిమాలతో విపరీతమైన గుర్తింపు సాధించుకున్న బిపాసా బసు. జయంత్ సి దర్శకత్వంలో వచ్చిన టక్కరి దొంగ సినిమాలో మహేష్ బాబు సరసన కనిపించింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఆ సినిమా ఊహించిన సక్సెస్ సాధించలేకపోయింది. మల్లీశ్వరి సినిమాలో వెంకటేష్ సరసన కత్రినా కైఫ్ నటించారు. బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా మంచి సక్సెస్ కూడా సాధించింది. కానీ ఆ తర్వాత తెలుగులో అల్లరి పిడుగు సినిమా చేసింది కానీ డిజాస్టర్ గా నిలిచింది. దీంతో ఆమె మళ్ళీ తెలుగులో సినిమాలు చేయలేదు కత్రినా. బాలీవుడ్ లో మంచి గుర్తింపు సాధించుకుంది స్నేహ ఉల్లాల్. తెలుగులో కరుణాకర్ దర్శకత్వంలో వచ్చిన ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఆ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద సక్సెస్ అయింది ఆ తర్వాత వచ్చిన సినిమాలేవి పెద్దగా ఆకట్టుకోలేదు. పెద్దితో చిన్నప్పటి కల నెరవేరింది బాలీవుడ్ లో గుర్తింపు తెచ్చుకొని తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ప్రస్తుతం సినిమాలు చేస్తుంది నిధి అగర్వాల్. ఇస్మార్ట్ శంకర్ సినిమా మినహాయిస్తే తెలుగులో ఈమెకు కూడా ఊహించిన రేంజ్ లో సక్సెస్ రాలేదు. ప్రస్తుతం రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందో వేచి చూడాలి. సోనాక్షి సిన్హా గురించి ప్రత్యేకించి పరిచయాలు అవసరం లేదు. కాస్ట్యూమ్ డిజైనర్ గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె దబాంగ్ సినిమాతో విపరీతమైన గుర్తింపు సాధించుకుంది. ఇదే సినిమాను తెలుగులో గబ్బర్ సింగ్ పేరుతో కూడా రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. అయితే సోనాక్షి జటాధర సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఈ సినిమా కంప్లీట్ డిజాస్టర్ గా మారిపోయింది. నవంబర్ 7న విడుదలైన ఈ సినిమా గురించి ఎక్కడా కూడా పాజిటివ్ టాక్ వినిపించడం లేదు. ఇక మళ్లీ తెలుగులో మరోసారి తను ప్రయత్నిస్తుందా, లేకపోతే వదిలేస్తుందా అనేది చూడాలి.

**అయితే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగులో కూడా ఎంట్రీ ఇచ్చింది.**

# విజయ్ తో పెళ్లి.. ఎట్టకేలకు రష్మిక ఓపెన్ అయిందిగా!

రీసెంట్ గా ఓ యూట్యూబ్ ఛానల్ చిట్ చాట్ లో నేషనల్ క్రష్ పాల్గొనగా.. పలువురు అడిగిన ప్రశ్నలకు ఇంట్రెస్టింగ్ ఆన్సర్లు ఇచ్చారు.



**టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నలకు ఇటీవల ఎంగేజ్మెంట్ జరిగినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.**



కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో అక్టోబర్ 3వ తేదీన సింపుల్ గా నిశ్చితార్థ వేడుకలు జరుపుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇరువైపుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఫ్యాన్స్.. అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారోనని.. ఎక్కడ చేసుకుంటారోనని.. ఎప్పుడు ప్రకటిస్తారోనని వెయిట్ చేస్తున్నారు. మ్యారేజ్ కోసం రకరకాల వార్తలు వస్తున్నా.. అటు విజయ్ గానీ.. ఇటు రష్మిక గానీ స్పందించలేదు. కానీ తాజాగా ఓ చిట్ చాట్ లో ఓపెనయ్యారు నేషనల్ క్రష్. హిట్ తో సెకెండ్ ఇన్నింగ్స్ సాధ్యమేనా? రీసెంట్ గా ఓ యూట్యూబ్ ఛానల్ చిట్ చాట్ లో నేషనల్ క్రష్ పాల్గొనగా.. పలువురు అడిగిన ప్రశ్నలకు ఇంట్రెస్టింగ్ ఆన్సర్లు ఇచ్చారు. ఆ సమయంలో తన లైఫ్ పార్టనర్ ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలని ఒక ఫ్యాన్ కోరగా.. రష్మిక నవ్వుతూ దానికి సమాధానమిచ్చారు. యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్తానని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం తనకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తన కోసం నిలబడే జీవిత భాగస్వామి కావాలని అన్నారు. తనను లోతుగా అర్థం చేసుకునే వ్యక్తి అయ్యి ఉండాలని, ప్రతి విషయాన్ని తనవైపు నుంచి ఆలోచిస్తూ అర్థం చేసుకోవాలని చెప్పారు. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిని కోరుకుంటున్నట్లు చెప్పారు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, తన కోసం యుద్ధం చేయగల వ్యక్తి కావాలని తెలిపిన రష్మిక.. అలాంటి భాగస్వామి కోసం తాను ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. అప్పుడే మరో అభిమాని.. ఒకవేళ మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారని.. పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారని అడగ్గా.. రష్మిక ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చారు. డేట్ చేస్తే యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో చేస్తానని, ఎందుకంటే తనకు నరుటో పాత్ర చాలా ఇష్టమని తెలిపారు. పెళ్లి అంటే విజయ్ ను చేసుకుంటానని చెప్పారు. దీంతో అక్కడ ఉన్న ఆడియన్స్ అందరూ పెద్దగా అరుస్తూ కంగ్రాట్స్ చెప్పారు. అప్పుడు రష్మిక కూడా నవ్వుతూ తనకు విషెస్ చెప్పిన వారిందరికీ థాంక్స్ చెప్పారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎట్టకేలకు అమ్మడు ఓపెన్ అయ్యారుగా అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. వచ్చే ఫిబ్రవరిలో విజయ్, రష్మిక పెళ్లి చేసుకుంటారని అనేక మంది అంచనా వేస్తున్నారు. రాజస్థాన్ లోని ఉదయ్ పుర్ లో వివాహం చేసుకోనున్నారని అంటున్నారు. మరి అందులో నిజమెంత అనేది వేచి చూడాలి.



# ఫ్యాన్స్ ప్రేమకు అర్థం అదే.. ‘ఆంధ్రా కింగ్ తాలూకా’పై రామ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

“ఈ ప్రశ్నకు సమాధానం వెతుకుతూనే ఉన్నాను. ఈ సినిమా ఆ క్వశ్చన్‌కు ఆన్సర్ ఇస్తుందని నమ్ముతున్నాను.



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అప్ కమింగ్ మూవీ ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ ప్రమోషన్లలో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈ సినిమా నవంబర్ 28న రిలీజ్‌కు రెడీ అవుతుండటంతో, రామ్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. ఈ క్రమంలో, రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు.. ‘ఫ్యాన్స్’ అనే కాన్సెప్ట్ గురించి రామ్ చాలా లోతుగా, ఇంట్రెస్టింగ్‌గా మాట్లాడాడు. ఇంటర్వ్యూలో యాంకర్.. “తెలుగు అభిమానులది పిచ్చి ప్రేమ. టీజర్‌లో మీరు రామ్‌లా కాకుండా, ఒక వీరాభిమానిలా కనిపించారు. ఆ పాత్రలోకి వెళ్లడానికి ఎలాంటి హోంవర్క్ చేశారు?” అని ప్రశ్నించారు. దీనికి రామ్ చాలా బ్యూటిఫుల్‌గా ఆన్సర్ ఇచ్చాడు. “ఇది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి, కథ విన్నాక ఆ క్యారెక్టర్ కోసం హోంవర్క్ చేయడం. రెండోది, మన మైండ్‌లో ఎప్పటినుంచో నడుస్తున్న ఒక ఆలోచనకు.. ఆన్సర్ ఇచ్చేలా ఒక కథ దొరకడం. ఈ సినిమా రెండో రకం” అని రామ్ చెప్పాడు. హిట్ తో సెకెండ్ ఇన్నింగ్స్ సాధ్యమేనా? ఫ్యాన్స్ గురించి వివరిస్తూ.. “ఒక స్టార్‌కి, ఫ్యాన్‌కి మధ్య ఉండే ఆ బాండ్ బయటివాళ్లకు ఎప్పటికీ అర్థం కాదు. నాకు ఎప్పుడూ ఆ క్వశ్చన్ ఉండేది. అసలు ఏ సంబంధం లేని బంధం ఇది. వాళ్లను ఎప్పుడూ కలవలేదు, కానీ ఎప్పటినుంచో తెలిసిన ఫీలింగ్ ఉంటుంది. వాళ్ల కోసం మనం ఏం చేశాం? వాట్ ఇస్ దట్ బాండ్?” అని రామ్ అన్నాడు. “ఈ ప్రశ్నకు సమాధానం వెతుకుతూనే ఉన్నాను. ఈ సినిమా ఆ క్వశ్చన్‌కు ఆన్సర్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఆ ఎమోషన్‌ను, ఆ రిలేషన్‌ను ఈ సినిమా చాలా బ్యూటిఫుల్‌గా చూపించబోతోంది” అని రామ్ తెలిపాడు. ఇంతకుముందు ఫ్యాన్ బేస్డ్ సినిమాలు వచ్చినా, అవి వేరేలా ఉన్నాయని అభిప్రాయపడ్డాడు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు “ఇప్పటిదాకా ఫ్యాన్ గురించి వచ్చిన సినిమాల్లో.. ఆ రిలేషన్‌షిప్‌ను ఎవరూ సరిగ్గా ఎక్స్‌ప్లోర్ చేయలేదు. ఎక్కడో ఫ్యాన్‌ను విలన్‌గా చూపించారు, లేదంటే ఫ్రెండ్‌షిప్‌గా చూపించారు. కానీ, ఒక స్టార్‌కి, ఫ్యాన్‌కి మధ్య ఉండే ఆ ‘ప్యూర్ రిలేషన్’ గురించి ఎవరూ చెప్పలేదు. అది ప్రపంచంలోనే వన్ ఆఫ్ ది మోస్ట్ బ్యూటిఫుల్ రిలేషన్, కానీ చాలా మందికి అది అర్థం కాదు” అని రామ్ అన్నాడు. ఆ ప్రేమ గురించి ఇంకా చెప్తూ.. “అది ఒక ‘అన్‌కండిషనల్ లవ్’. నేను అతని కోసం ఇది చేస్తున్నానని ఆ హీరోకి తెలియకపోయినా, నేను ఉన్నానన్న విషయం అతనికి తెలియకపోయినా.. ఫ్యాన్ ఆ హీరో కోసం ఏదో ఒకటి చేస్తూనే ఉంటాడు. ఇంతకంటే గొప్ప ప్రేమ ఈ ప్రపంచంలో ఏముంటుంది? ఇంత బ్యూటిఫుల్ ఎమోషన్‌ను ఇప్పటిదాకా ఎందుకు ఎవరూ ఎక్స్‌ప్లోర్ చేయలేదా అని నాకు ఆశ్చర్యంగా అనిపించింది. ఈ కథ వినగానే, ఇదే మనం చెప్పాలనుకుంది అని వెంటనే కనెక్ట్ అయ్యాను” అని రామ్ ముగించాడు.